# షెడ్యూల్డ్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం - 2006

# కర దీపిక



సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ & ధాత్రి ట్రస్ట్

ప్రచురణ :

ధాత్రి ట్రస్ట్ మరియు
సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ

డిసెంబర్ 2024, హైదరాబాద్

© ధాత్రి ట్రస్ట్ & సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ

# ముందు మాట

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాలలో RoFR చట్టం 2006 కింద దావాలను సమర్పించడానికి క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ప్రాక్టీషనర్లు, స్వచ్ఛంధ సేవా సంస్థలు, గిరిజన సమూహాల నాయకులు, ఉద్యమకారులు, గ్రామ సభలు మరియు FRCల కోసం ధాత్రి ట్రస్ట్ మరియు సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ వారు కలసి ఈ కర దీపికని రూపొందించారు. ఈ చట్టంలో ఉన్న నియమాలను, ప్రక్రియలను మరియు అమలు చేసే పద్ధతులను స్థానిక సముదాయాలకు సులభమైన పద్ధతిలో అర్థం అయ్యేలా అందించాలని ఈ కర దీపికని తయారు చేయడం జరిగింది. దావాల (క్లెయిమ్స్) సమర్పణలో ఎదురయ్యే సాధారణ సందేహాల గురించి సమాచారం ఇవ్వడం తో పాటు, అర్హత ప్రమాణాలు మరియు అనుసరించాల్సిన ప్రక్రియలపై వివరణను ఈ కర దీపికలో పొందుపరచడం జరిగింది. అలాగే ఫిర్యాదుల గురించి తరచుగా అడిగే ప్రశ్నలపై కూడా వివరణలు ఇవ్వడం జరిగింది.

గిరిజన మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు అందించిన చట్టం యొక్క నియమాలు, జారీ చేసిన సర్క్యులర్ లు, శ్రీ త్రినాధ్ రావు (అడ్వకేట్) గారు మరియు భారత్ లైవ్లీహుడ్ రూరల్ ఫౌండేషన్ (BLRF) అందించిన పుస్తకాల ఆధారంగా ఈ కర దీపికని రూపొందించాము. వారికి మేము ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నాము. దేశంలోని గిరిజన మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసితులపై జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దే ఉద్దేశ్యంతో తయారు చేయబడిన RoFR చట్టం అమలు కోసం పని చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ కర దీపిక/మార్గదర్శిని ఉపయోగకరంగా ఉంటుందని మేము ఆశిస్తున్నాము!

ఇట్లు,

ధాత్రి ట్రస్ట్ మరియు
సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ, హైదరాబాద్.

# నేపథ్యం

బ్రిటీషు వారు మన దేశాన్ని పరిపాలన చేయక ముందు, ఆదివాసులు అడవులలో నివసించడానికి, సంచరించడానికి, అటవీ ఉత్పత్తులు సేకరించడానికి, స్వతంత్రము ఉండేది. వారి ఆచార వ్యవహారాలు, జీవ వైవిధ్యం తో సహజీవనం చేస్తూ అడవిని సంరక్షించే విధంగా ఉండేవి. ఈ హక్కులు కానీ, అటవీ నిర్వహణ పద్ధతులు కానీ వ్రాత పూర్వకంగా లేనందున బ్రిటీషు ప్రభుత్వం కలపని వారి దేశానికి భారీ ఎత్తున తరలించడానికి అటవీ భూములను ప్రభుత్వ భూములుగా ప్రకటించి ఆదివాసులపై దౌర్జన్యం చేశారు. ఆదివాసీలకు వ్యతిరేకమైన అటవీ చట్టాలను తీసుకు వచ్చి, వారికి అడవిలోకి ప్రవేశం లేకుండా చేసి, అనేక కేసులు మోపి, నేరస్థులుగా చూశారు.

స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా భారత ప్రభుత్వం, బ్రిటిషు వారు మొదలు పెట్టిన అటవీ చట్టాలను కొనసాగిస్తూ వచ్చింది. దీనితో, కొన్ని దశాబ్దాలుగా అటవీ భూములలో నివసించే సమూహాలను "ఆక్రమణదారులుగా" ప్రకటించారు. సాంప్రదాయ అటవీ భూముల నుండి వారిని తరలించే యత్నం నడుస్తూనే ఉంది.

చాలా ప్రజా ఉద్యమాలు మరియు గిరిజన ఆందోళనల ఫలితంగా భారత ప్రభుత్వం ఈ పరిస్థితులను మార్చే దిశగా 2006లో గిరిజన మరియు సాంప్రదాయ అటవీ నివాసుల అటవీ హక్కులను గుర్తిస్తూ ఒక చరిత్రాత్మక చట్టాన్ని తీసుకొచ్చింది. దీనిని "షెడ్యూల్డ్ తెగల మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం" అని పిలుస్తారు. ఇది దేశంలోని షెడ్యూల్డ్ తెగలకు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు వర్తిస్తుంది.

అటవీ హక్కుల చట్టం 01-01-2006 లో అమలులోకి వచ్చింది. దీనికి సంబంధించిన నియమాలు(రూల్సు) 1-1-2008 లో ప్రకటించబడ్డాయి. ఈ నియమాలు 2012 లో సవరించబడినాయి.

**ఈ చట్టం యొక్క ముఖ్య లక్ష్యం:**

**13, డిసెంబర్, 2005 నాటికి అటవీ భూమిలో నివసిస్తున్న గిరిజనులు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు ఆ భూమిపై వ్యక్తిగత మరియు సాముదాయక హక్కు(లు) పొందవచ్చు.**

# విషయసూచిక


1. నేపథ్యం .........................................................01
2. ఈ చట్టంలో పేర్కొనబడిన హక్కులు .........................03
అ) అటవీ హక్కులు
ఆ) అటవీ భూముల నిర్వహణ మరియు సంరక్షణ
3. అటవీ హక్కులను గుర్తించే కమిటీలు .........................04
అ ) గ్రామ సభ
ఆ ) గ్రామ సభ విధులు
ఇ ) అటవీ హక్కుల కమిటీ - విధులు
ఈ ) ఉప-డివిజన్ స్థాయి కమిటీ
ఉ ) ఉప-డివిజన్ స్థాయి కమిటీ
ఊ ) జిల్లా స్థాయి కమిటీ
ఋ ) రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ
ఋ ) నేరాలు - జరిమానాలు
4. అటవీ హక్కులు పొందే ప్రక్రియ ..................................09
అ) వ్యక్తిగత అటవీ హక్కులను గుర్తించడానికి కావలసిన ఆధారాలు
ఆ ) సాముదాయక అటవీ హక్కులను గుర్తించడానికి కావలసిన ఆధారాలు
ఇ ) అటవీ వనరుల పట్టాను తయారు చేసే విధానం
5. అటవీ హక్కుల దావా దరఖాస్తు విధానము ..........12
6. అనుబంధం - 1 ................................................13
అ ) ఫారం ఏ (Form A)
ఆ) ఫారం బి (Form B)
ఇ ) చిన్న తరహా అటవీ ఉత్పత్తుల వివరాలు
ఈ ) ఫారం సి (Form C)
7. నమూనా లేఖలు - గ్రామ సభ, ఉమ్మడి ధృవీకరణ, ఇతరములు ..............................................22
8. సాముదాయక అటవీ హక్కులు పొందడంలో దశలు .........................................................................27
9. ధృవీకరణ దశలు - ప్రక్రియ ...............................28
10. ముఖ్యమైన సూచనలు .....................................30
11. అటవీ హక్కుల చట్టం (2006) - కొన్ని ప్రశ్నలు, వాటి వివరణలు ........................................................31




# ఈ చట్టంలో పేర్కొనబడిన హక్కులు

## అటవీ హక్కులు

| | |
|---|---|
| వ్యక్తిగత అటవీ హక్కు పట్టా | హక్కుదారులు గా భర్త మరియు భార్య పేరు మీద ఉమ్మడి పట్టా ఇవ్వబడుతుంది. Act (అధ్యాయం 3, విభాగం 4 (4)). గిరిజన కుటుంబాలు 13, డిసెంబర్, 2005 నాటికి అటవీ భూమిపై ఉండి ఉంటే అటవీ హక్కులను గుర్తించి, అట్టి భూమికి వ్యక్తిగత పట్టాను ఇవ్వాలి.<br>ఈ భూముల్లో వ్యవసాయం తో పాటు ఇల్లు కట్టుకునే హక్కు ఉంది. 10 ఎకరాల వరకు భూమి హక్కు పొందవచ్చు.<br>**ఒంటరి మహిళలు మరియు వితంతు మహిళలకు వ్యక్తిగత పట్టా పొందే హక్కు ఉంది.** |
| సాముదాయక అటవీ హక్కు పట్టా | 1. అటవీ ఉత్పత్తులను సేకరించే, వాడుకునే, రవాణా చేసే మరియు అమ్ముకునే హక్కు.<br>2. నీటి వనరులలో చేపలు పట్టే హక్కు.<br>3. పశువుల మేత కోసం హక్కు.<br>4. సాంప్రదాయ ప్రదేశాలు, పవిత్రమైన స్థలాలు, చెట్లు మరియు దారులు.<br>5. మందు మొక్కలు, అడవి ఆహార వనరులు మరియు కలపేతర వనరులను సేకరించే హక్కు.<br>6. సర్వే చేయబడని అటవీ భూములను, అటవీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలు గా మార్చుకునే హక్కు.<br>7. భూమిని విడిచి పెట్టవలసి వస్తే పునరావాసం మరియు ప్రత్యామ్నాయ భూమిని పొందే హక్కు<br>8. సాంప్రదాయ జ్ఞానాన్ని, జీవ వైవిధ్యత, మరియు అటవీ వనరులకు సంబంధించిన మేధో సంపత్తి కాపాడుకునే హక్కు.<br>9. సాంప్రదాయిక పశుపోషకులు పశువులతో సంచరించే హక్కు.<br>10. నిస్తార్ వంటి సామాజిక హక్కులు<br>11. స్మశాన వాటికల భూమి పై హక్కు<br>12. అటవీ వనరుల నిర్వహణ కమిటీ ని ఏర్పరచుకొని, స్వయం పరిపాలన చేసే హక్కు గ్రామసభకు ఉంది. |
| హాబిటాట్ హక్కులు<br>**తెలంగాణలో PVTG తెగలు అనగా చెంచు, కోలం, తోటి మరియు కొండరెడ్డి తెగలు.** | ఈ హక్కులు ప్రత్యేకంగా అన్యాయానికి గురైన గిరిజన తెగల కోసం (PVTGs) పొందుపరిచారు. కేవలం ఒక గ్రామ సరిహద్దు మాత్రమే కాకుండా ఇతర సంప్రదాయ సంచారిత అటవీ మార్గాలపై (రిజర్వు మరియు అభయారణ్యా అటవీ ప్రాంతాలు కూడా) ప్రవేశించే, అటవీ వనరులు సేకరించే మరియు జీవ వైవిధ్యం సంరక్షించుకునే హక్కులను గుర్తిస్తాయి. అంతే కాకుండా సాంప్రదాయ నివాస ప్రాంతాలు, పవిత్రమైన ప్రదేశాల పై హక్కులు కూడా.<br>PVTGs తమ సాంప్రదాయ ఆచారాల ప్రకారం జీవిస్తూ వారి సంస్కృతిని కాపాడుకునే హక్కు పొందుతారు. ఒకవేళ సాంప్రదాయ స్థలం నుంచి తరలించబడితే పునరావాసం మరియు ప్రత్యామ్నాయ భూమిని పొందే హక్కు కలిగి ఉంటారు. |

అటవీ హక్కు చట్టం వేటను హక్కుగా గుర్తించదు. కానీ, ముందు నుండి వేట హక్కుగా గుర్తించ బడితే మినహాయింపు ఉంటుంది.

## అభివృద్ధి హక్కు:

మౌళిక సదుపాయాలైన పాఠశాల, ఆస్పత్రి, అంగన్వాడీ, రేషన్ షాప్, విద్యుత్, టెలిఫోన్, కుంటలు, తాగు నీరు, రోడ్డు, కమ్యూనిటీ హాల్ మరియు చిన్న కాలువ కోసం గ్రామ సభ అనుమతి తో హెక్టారుకు 75 చెట్లు మించకుండా తొలగించవచ్చు.

### అటవీ భూముల నిర్వహణ మరియు సంరక్షణ:

అటవీ భూమి పై హక్కులతో పాటు, హక్కుదారులకు సాముదాయక అటవీ వనరులను సంరక్షణ మరియు యాజమాన్య బాధ్యతలు కూడా ఉంటాయి. వారికి ఉన్న బాధ్యతలు:

» వన్యప్రాణులను, అడవిని మరియు జీవ వైవిధ్యత ని కాపాడాలి
» జంతు జీవులను రక్షించాలి.
» వన్యప్రాణుల నివాస స్థలాలకు హాని కలిగించే పద్ధతులను పాటించకూడదు.

బయటి వ్యక్తులు అడవిలో ప్రవేశించే మరియు అటవీ ఉత్పత్తులను ఉపయోగించుకోవడాన్ని నియంత్రిచడం.

### అర్హతలు:

అర్హత పొందడానికి, హక్కుదారులు ఈ ప్రాంతాల్లో నివసిస్తూ ఉండాలి. కుల ధృవీకరణ పత్రం ద్వారా గిరిజన తెగకు సంబంధించిన వారై ఉండాలి లేదా ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు 2005కు ముందు 3 తరాలు అంటే దాదాపు 75 సంవత్సరాలు ఇక్కడ నివసించి ఉండాలి.



## అటవీ హక్కులను గుర్తించే కమిటీలు:

పట్టాలు జిల్లా స్థాయి కమిటీ (DLC) చే జారీ చేయబడతాయి. అటవీ హక్కుల గుర్తింపు కోసం దరఖాస్తు దారులు వేసిన దావాలు 3 స్థానాలలో నిర్ణయించబడతాయి. అవి:

» గ్రామ సభ మరియు అటవీ హక్కుల కమిటీ
» ఉప-డివిజన్ స్థాయి కమి టీ
» జిల్లా స్థాయి కమిటీ

### గ్రామ సభ:

గ్రామసభ అంటే రెవెన్యూ గ్రామంతో పాటు, RoFR చట్టం యొక్క సెక్షన్ 2(g) మరియు 2(p) లో "గ్రామం" అనే పదాలను అటవీ నివాస స్థలం, అటవీ గ్రామం, పూర్వపు నివాసం మరియు సర్వే చేయబడని నివాస స్థలాలను కూడా గ్రామంగా పరిగణించవచ్చు.


గ్రామసభలు సంవత్సరానికి కనీసం రెండు సార్లు నిర్వహించాలి. గ్రామసభలను అవసరానికి అనుగుణంగా ఎన్ని సార్లు అయినా

నిర్వహించవచ్చు. పురుషులు, మహిళలు, యువకులు, వృద్ధులు, వెనుకబడిన సమూహాలు, ఒంటరి మహిళలు మరియు ఇతరులు పాల్గొని తమ అభిప్రాయాలను మరియు ఆందోళనలను వ్యక్తం చేయవచ్చు. గ్రామ సభలో చేసిన తీర్మానాలు ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే భాషలో ఒక రిజిస్టర్లో రాయబడాలి. పంచాయతీ కార్యదర్శి గ్రామ సభలో చేసిన తీర్మానాలను అందరికి చదివి వినిపించి సంతకాలు తీసుకోవాలి .

షెడ్యూల్డ్ మరియు ఇతర ప్రాంతాల్లో గ్రామసభ, గ్రామం లేదా నివాస స్థాయిలో ఉంటుంది. గ్రామసభ అంటే 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు సభ్యులుగా ఉంటారు. అలాగే, మహిళలు గ్రామసభలో పాలుపంచుకోవడానికి అనుకూలమైన పరిస్థితులను ఏర్పాటు చేయాలి. గ్రామసభ సమావేశంలో కనీసం సగం గ్రామసభ సభ్యులు హాజరు అయి ఉండాలి.

అటవీ హక్కులకు సంబంధించిన తీర్మానాలు చేసేటప్పుడు, కనీసం 50% దరఖాస్తు దారులు హాజరయి ఉండాలి. ఏ తీర్మానమైనా ఆమోదం కావాలంటే హాజరైన వారిలో సగానికి పైగా సభ్యులు తీర్మానాన్ని అంగీకరించాలి.

## గ్రామసభ యొక్క విధులు



1. గ్రామసభ అటవీ హక్కుల కమిటీని ఏర్పాటు చేస్తుంది
2. అటవీ హక్కుల ప్రక్రియను ప్రారంభించి, దావాలను స్వీకరిస్తుంది.
3. వచ్చిన దరఖాస్తు మీద విచారణ చేపట్టి, అటవీ హక్కులను మరియు హద్దులను నిర్ణయిస్తుంది.
4. స్వీకరించిన దావాను (క్లెయిమ్) సరి చూసి ఆమోదించే అధికారం ఉంటుంది. దీని నకలు ప్రతిని (copy) ఉప డివిజన్ స్థాయి కమిటీకి పంపాలి.
5. దరఖాస్తుల మరియు దావాలు (క్లెయిమ్) రిజిస్టర్ ని కలిగి ఉండాలి.
6. జీవ వైవిధ్యత కమిటీని ఏర్పాటు చేయడం కూడా గ్రామ సభ యొక్క బాధ్యతనే.
7. దావాను (క్లెయిమ్) సమర్పించడానికి దావా (క్లెయిమ్) దారులకు తగినంత సమయం కేటాయించి గ్రామసభ దావాని స్వీకరించాలి. ఈ దరఖాస్తులు చేసుకోవడానికి ఉన్న నిర్ణీత కాలాన్ని గ్రామసభ దావాదారుల/FRC కమిటీ కోరిక మేరకు పొడిగించవచ్చు. దావాల(క్లెయిమ్) పై గ్రామసభ తీర్మానాలు చేసి ఉప-డివిజన్ స్థాయి కమిటీకి పంపించబడుతుంది.
8. గ్రామసభ నిర్ణయం వల్ల ఇబ్బంది ఉన్న వాళ్ళు స్పష్టత కోసం ఉప-డివిజన్ స్థాయి కమిటీకి 60 రోజుల లోపు విజ్ఞప్తి చేసుకోవచ్చు.
9. అటవీ హక్కుల నిబంధన లోని సెక్షన్ 4, సబ్ సెక్షన్ 2 (e) లో పొందుపరిచినట్లు పునరావాసం ప్యాకేజి కి తగిన తీర్మానాలు చేయడం.
   » పునరావాస ప్యాకేజీకి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలియజేయడం మరియు ఒత్తిడి పెట్టకుండా నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ వారికి కల్పించాలి. **ప్యాకేజీలో ప్రతిపాదించినటువంటి వసతులు, పునరావాస స్థలంలో భూ పంపిణీ మరియు సురక్షితమైన జీవనోపాధి కల్పించేంత వరకు పునరావాసం జరగకూడదు.** అంటే, ప్రజలను వారి నివాసాల నుండి తొలగించకూడదు.

## అటవీ హక్కుల కమిటీ(FRC) యొక్క విధులు

గ్రామసభ 10-15 మందితో కూడిన అటవీ హక్కుల కమిటీని ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీలో ప్రతీ ముగ్గురిలో ఒకరు (33%) మహిళలు ఉండాలి. ప్రతీ ముగ్గురిలో ఇద్దరు (66%) కన్నా తక్కువ కాకుండా గిరిజనులు ఉండేటట్టు అటవీ హక్కుల కమిటీ ఎన్నుకుంటుంది. ఈ కమిటీలో ఒక అధ్యక్షులు మరియు కార్యదర్శిని (Secretary) ఎన్నుకొని, ఈ సమాచారాన్ని SDLC కి (ఉప డివిజన్ స్థాయి కమిటీ)

ఇవ్వాలి. అటవీ హక్కుల పట్టాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునే సమయంలో, హక్కుల కోసం దావా వేసిన వారిలో కనీసం సగం మంది హాజరు అయి ఉండాలి.

1. గ్రామంలో వ్యక్తిగత అటవీ హక్కుల గుర్తింపు కోసం దరఖాస్తు తీసుకోవడం, దానికి సంబంధించిన ఆధారాలు సేకరించడం, క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి, గ్రామ సభ నిర్ణయం తీసుకునే ముందే సంబంధిత పత్రాలు గ్రామ సభకు ఇవ్వాలి.
2. మ్యాపులు తయారు చేయటం, రికార్డులు చేయడం, నివేదికలు తయారు చేయడం, వాటన్నింటిని దరఖాస్తు దారుల సమక్షంలో ధృవీకరించడం కూడా అటవీ హక్కుల కమిటీ యొక్క బాధ్యత.
3. అవసరం అయినప్పుడు, ఈ కమిటీ ఆ గ్రామానికి సంబంధించిన అన్ని పత్రాలను మరియు సమాచారాన్ని గ్రామ సభకు ఇవ్వవలసి ఉంటుంది.
4. అటవీ హక్కు దారుని ధృవీకరణ జరిగే సమయంలో, ఆ హక్కుదారుడు FRC లో సభ్యులు అయినచో, ధృవీకరణ ప్రక్రియలో పాల్గొనకూడదు.

### ఉప డివిజన్ స్థాయి కమిటీ దావాలను స్వీకరించనప్పుడు గ్రామ సభ ఏమి చేయవచ్చు?

1. గ్రామ సభ పంపించిన దావాల గురించి ఉప-డివిజన్ స్థాయి కమిటీ నుండి సమాధానం రాకుంటే, గ్రామ సభ నే ఉప-డివిజన్ స్థాయి కమిటీని మరియు ఇతర సంబంధిత శాఖలకు (గిరిజన, అటవీ, రెవిన్యూ) ఉమ్మడి ధృవీకరణ కోసం సమాచార లేఖను పంపించాలి.
2. ఉప-డివిజన్ స్థాయి కమిటీ నిర్ణయించిన తేదీన ధృవీకరణ కోసం రానట్లు అయితే, గ్రామ సభ మరొక తేదీని నిర్ణయించి, మళ్లీ నోటీసు రూపంలో ఆహ్వానం పంపించవచ్చు.
3. రెండోసారి కూడా ఉప-డివిజన్ స్థాయి కమిటీ ధృవీకరణ కు రానట్లు అయితే, గ్రామ సభ మరియు అటవీ హక్కుల కమిటీ దావాలను ధృవీకరించి డివిజన్ స్థాయి కమిటీకి పంపించాలి.
4. ఒకవేళ డివిజన్ స్థాయి కమిటీ కూడా స్పందించకుంటే రాష్ట్ర స్థాయి కమిటీకి మరియు గిరిజన శాఖకు పిటిషను (దరఖాస్తు లేఖ) రాయవచ్చు. వీరు కూడా స్పందించక పోతే, హైకోర్టులో గానీ లేదా సుప్రీం కోర్టు లో గాని కేసు వేయవచ్చు.

## ఉప-డివిజన్ స్థాయి కమిటీ:

1. ఈ కమిటీలో జిల్లా పరిషత్ చే నియమించబడిన ముగ్గురు ప్రజా పరిషత్ సభ్యులు ఉంటారు. వీరిలో కనీసం ఇద్దరు గిరిజనులు ఉండాలి(సాధ్యమైనంతవరకు అటవీ ప్రాంతంలో నివసించే వారై ఉండాలి) లేదా ప్రత్యేకంగా వెనుకబడిన గిరిజన తెగకు చెందిన వారు ఉండాలి. గిరిజనులు లేనప్పుడు ఇతర సాంప్రదాయ అటవీ వాసులలో ఇద్దరు సభ్యులు, ఒక మహిళా సభ్యురాలు ఉండాలి.
2. ఇంకా, ఉప-డివిజన్ స్థాయి అటవీ అధికారిని ఒక సభ్యునిగా నియమిస్తారు. అంతే కాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మరియు ఏజెన్సీ కానీ ప్రాంతాల్లో సహాయ సంక్షేమ శాఖ అధికారి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

### ఉప-డివిజన్ స్థాయి కమిటీ యొక్క విధులు

1. మ్యాపులను మరియు సమాచారాన్ని గ్రామసభ మరియు అటవీ హక్కుల కమిటీకి అందజేయడం.
2. గ్రామ సభ యొక్క తీర్మానాలను సమకూర్చుట, గ్రామ సభ తీర్మానాలు ఇతర దస్తావేజులు మరియు మ్యాపులతో సరితూగేలా ఉన్నాయో లేదా చూడడం.
3. బాధితుల విజ్ఞప్తులను వినడం మరియు వాటిని సరి చేయడం.
4. ఇతర ఉప డివిజన్ స్థాయి కమిటీలతో సమన్వయం చేయడం.
5. అటవీ హక్కుల వివరాల తుది నిర్ణయం కోసం జిల్లా స్థాయి కమిటీకి పంపించడం.
6. ఉప-డివిజన్ స్థాయి కమిటీ నిర్ణయం వల్ల ఇబ్బంది ఉన్న వాళ్ళు స్పష్టత కోసం జిల్లా స్థాయి కమిటీకి 60 రోజుల లోపు విజ్ఞప్తి చేసుకోవచ్చు.

# జిల్లా స్థాయి కమిటీ:

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయి కమిటిని (DLC) కింది సభ్యులతో ఏర్పాటు చేస్తుంది:

1. జిల్లా కలెక్టర్ లేదా ఉప కమీషనర్ – ఛైర్‌పర్సన్
2. సంబంధిత డివిజనల్ అటవీ అధికారి లేదా ఉప అటవీ సంరక్షకుడు – సభ్యుడు
3. జిల్లా పంచాయతీ నుండి నియమించబడిన ముగ్గురు సభ్యులు, వీరిలో కనీసం ఇద్దరు గిరిజనులు ఉండాలి (సాధ్యమైనంతవరకు అటవీ ప్రాంతంలో నివసించే వారై ఉండాలి) లేదా ప్రత్యేకంగా అన్యాయానికి గురైన గిరిజన తెగకు చెంది ఉండాలి. గిరిజనులు లేనప్పుడు ఇతర సాంప్రదాయ అటవీ వాసులలో ఇద్దరు సభ్యులు, ఒక మహిళా సభ్యురాలు ఉండాలి.
4. జిల్లా స్థాయిలో గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఒక అధికారి లేదా గిరిజన శాఖ నియమిత అధికారి ఉండాలి.

## జిల్లా స్థాయి కమిటీ యొక్క విధులు

1. ఉప-డివిజన్ స్థాయి కమిటీ పంపించిన అటవీ హక్కుల తీర్మానాలపై తుది నిర్ణయం తీసుకోవడం.
2. ఆయా తీర్మానాలను అంగీకరించడం లేదా తిరస్కరించడం లేదా వాటిని సమీక్ష కోసం ఉప డివిజన్ స్థాయి కమిటీకి గానీ లేదా గ్రామ సభకు గానీ తిరిగి పంపించడం.
3. ఉప-డివిజన్ స్థాయి కమిటీ తీర్మానానికి వ్యతిరేకంగా వచ్చిన పిటిషన్లను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం.
4. ఇతర జిల్లా స్థాయి కమిటీలతో సమన్వయాన్ని కొనసాగించడం.
5. గుర్తింపు పొందిన అటవీ హక్కులను భూ రికార్డులలో పొందు పరచమని ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేయడం.
6. గుర్తింపు పొందిన హక్కుల రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడడం.
7. అటవీ హక్కుల పట్టాలను జారీ చేయడం.


# రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ (SLC):

1. రాష్ట్ర ప్రభుత్వం కింది సభ్యులతో రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తుంది:
2. ముఖ్య కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) – ఛైర్‌పర్సన్
3. రెవెన్యూ శాఖ కార్యదర్శి – సభ్యులు
4. గిరిజన శాఖ కార్యదర్శి – సభ్యులు
5. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి – సభ్యులు
6. అటవీ శాఖ కార్యదర్శి – సభ్యులు
7. పంచాయతీ రాజ్ కార్యదర్శి – సభ్యులు
8. ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ – సభ్యులు
9. జనాభా సలహా మండలి నుండి ముగ్గురు అటవీ నివాస ST సభ్యులు, వీరిని జనాభా సలహా మండలి ఛైర్‌పర్సన్ నియమిస్తారు; జనాభా సలహా మండలి లేనప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముగ్గురు అటవీ నివాస ST సభ్యులు నియమించబడతారు.
10. అటవీ సంక్షేమ కమిషనర్ లేదా సమానమైన అధికారి, కార్యవర్గ సభ్యులు గా ఉంటారు.

## రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ యొక్క విధులు


1. అటవీ హక్కుల గుర్తింపు మరియు ధృవీకరణ ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రమాణాలు మరియు సూచికలను రూపొందించాలి.
2. రాష్ట్రంలో అటవీ హక్కుల గుర్తింపు, ధృవీకరణ మరియు సమర్పణ ప్రక్రియను పర్యవేక్షించాలి.
3. అటవీ హక్కుల గుర్తింపు, ధృవీకరణ మరియు సమర్పణ ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి ఆరు నెలలకు కనీసం ఒకసారి సమావేశమై, అవసరమైన ఫార్మాట్‌లో నివేదికను నోడల్ ఏజెన్సీకి అందించాలి.
4. చట్టంలోని సెక్షన్ 8 లో పేర్కొన్న నోటీసు అందిన తర్వాత, సంబంధిత అధికారులపై సరైన చర్యలు తీసుకోవాలి.
5. చట్టంలోని సెక్షన్ 4(2) కింద పునరావాసాలను పర్యవేక్షణ చేయాలి.

## అటవీ హక్కులు పొందే ప్రక్రియ




## నేరాలు మరియు జరిమానాలు

1. అటవీ హక్కుల చట్టం మరియు వాటి నిబంధనలను ఉల్లంఘించడం చట్ట ప్రకారం నేరం. ఇటువంటి చర్యలకు పాల్పడితే వెయ్యి రూపాయల వరకు జరిమానాతో పాటు శిక్ష విధించబడుతుంది.
2. అధికారుల ప్రమేయం లేకుండా నేరం జరిగినట్లు రుజువు చేసినా లేదా చట్టం అమలులో ఎలాంటి తప్పు జరగకుండా తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు రుజువు చేసినా వారిని నేరస్థులుగా గుర్తించరు.
3. గిరిజనులకు గ్రామసభ తీర్మానం విషయంలో అభ్యంతరాలు లేదా గ్రామసభ కు ఉన్నత అధికారుల పై అభ్యంతరాలు ఉంటే రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీకి ఆయా అధికారులపై చర్యలు తీసుకోవడానికి 60 రోజులలోపు నోటీసు పంపవచ్చు.
4. ఒకవేళ రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకోకపోతే, బాధిత వ్యక్తి/సమూహం న్యాయం కోసం కోర్టుకి వెళ్ళవచ్చు



# అటవీ హక్కులు పొందే ప్రక్రియ

## వ్యక్తిగత అటవీ హక్కులను గుర్తించడానికి కావలసిన ఆధారాలు:

అటవీ హక్కు దారులు దావా ఫారంతో పాటు ఒకటి కంటే ఎక్కువ ఆధారాలు సమర్పించాలి. కింద పేర్కొన్న వాటన్నింటినీ ఆధారాలుగా పరిగణిస్తారు.

» ప్రభుత్వ పత్రాలు, గెజిట్లు, జనాభా లెక్కలు

» సర్వే రికార్డులు, మ్యాప్‌లు, ఉపగ్రహాలు తీసిన చిత్రాలు

» అటవీ విచారణ నివేదికలు, అటవీ శాఖ రికార్డులు, పట్టాలు, లీజు పత్రాలు

» ప్రభుత్వ కమిటీ నివేదికలు, ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రభుత్వ నోటిఫికేషన్‌లు, తీర్మానాలు,

» ఓటరు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు, కుల ధృవీకరణ పత్రము (గిరిజనులు అయితే)

» ఇంటి పన్ను చెల్లింపు రసీదులు, నివాస ధృవీకరణ పత్రాలు, ఇళ్లు, గుడిసెలు

» కోర్టు తీర్పులు, ప్రభుత్వ సర్వే సంస్థలు తయారు చేసిన పత్రాలు

» పూర్వపు రాచరిక రాష్ట్రాలలో తయారు చేయబడిన పటాలు, హక్కుల రికార్డు, అధికారాలు, రాయితీలు

» వంశవృక్షం, వృద్ధుల గుర్తింపు కార్డు, గ్రామ పెద్దల వాంగ్మూలం మొదలైనవి.

## సాముదాయక అటవీ హక్కులను గుర్తించడానికి కావలసిన ఆధారాలు

సాముదాయక అటవీ వనరుల ప్రాంతాన్ని అటవీ వాసులకు సంప్రదాయంగా వస్తున్న ఆచారాల కోసం, వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. వీటిలో పశు మేత ప్రదేశాలు, వన్యోత్పత్తి సేకరించే ప్రాంతాలు ఉన్నాయి. చెట్టు వేర్లు, దుంపలు, మేత, అడవిలో తినదగిన పండ్లు, చిన్న అటవీ ఉత్పత్తులు, చేపలు పట్టే ప్రదేశాలు, భూ సంబంధిత శాశ్వత అభివృద్ధి నిర్మాణాలు, నీటిపారుదల వ్యవస్థ, నీటి వనరులు, ఔషధ మొక్కలు దొరికే స్థలాలు, అవశేష నిర్మాణాలు, పవిత్ర వృక్షాలు, తోటలు, శ్మశాన వాటికలు మొదలైనవి.

a. నిస్తార్ లాంటి సామాజిక హక్కులు

b. సాంప్రదాయ పశు మేత స్థలాలు, వేర్లు, దుంపలు సేకరించే స్థలాలు, పశుగ్రాసం, అడవి పళ్ళు మరియు చిన్న తరహా అటవీ ఉత్పత్తులు సేకరించే స్థలాలు; చేపలు పట్టే ప్రదేశాలు; నీటిపారుదల వ్యవస్థలు; నీటి వనరులు, మందు మొక్కలు సేకరించే స్థలాలు

c. స్థానిక సమూహాలు కట్టిన అవశేష నిర్మాణాలు, పవిత్ర వృక్షాలు, చెరువులు, స్మశాన వాటిక

d. ప్రభుత్వ రికార్డులు లేదా ప్రస్తుతం ఉన్న రిజర్వ్ అడవిని రక్షిత అడవులుగా కానీ, గోచర్ లేక ఇతర గ్రామ శివారు భూములు లేదా నిస్తార్ అడవులు

e. పాత లేదా ప్రస్తుతం చేస్తున్న సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు

గ్రామసభ, ఉప-డివిజన్ స్థాయి కమిటీ మరియు జిల్లా స్థాయి కమిటీ అటవీ హక్కులను నిర్ణయించేటప్పుడు పైన పేర్కొన్న ఆధారాల్లో ఒకటి కంటే ఎక్కువ ఉంటే పరిగణలోకి తీసుకోవాలి.

## అటవీ వనరుల పటాన్ని తయారు చేసే విధానం

ఒక అటవీ వనరుల పటం గ్రామం/నివాసం గురించి పూర్తి చిత్రాన్ని ఇస్తుంది. ఈ పటాన్ని గ్రామంలో అందరితో చర్చించి మరియు పెద్దల సలహాలు తీసుకుని తయారు చేయాలి, ఎందుకంటే వారికి ప్రాంతం మరియు చుట్టూ ఉన్న పరిసరాల గురించి ఎక్కువ అవగాహన ఉంటుంది.


అటవీ వనరుల పటంలో భూమి, నీటి వనరులు, పవిత్రమైన మొక్కలు, పూజా స్థలాలు, పూర్వీకులు నిర్మించిన పురాతన నిర్మాణాలు (ఏవైనా ఉంటే), సమాధి స్థలాలు, పశు మేత ప్రదేశాలు, పండ్లు, చెరుకులు, ఔషధ మొక్కలు లాంటి అటవీ ఉత్పత్తి సేకరించే

ప్రదేశాలు మరియు గ్రామం లేదా నివాసం గురించి ఇతర వివరాలు ఉండాలి.

**అటవీ సందర్శన:** పెద్దలు, మహిళలు, యువకులు అడవికి వెళ్లి అటవీ వనరులను, సమూహ అటవీ వనరుల సరిహద్దులను, గ్రామం మరియు అటవీ వనరులకు సంబంధించిన ఇతర ముఖ్యమైన సమాచారం గుర్తించాలి.

## అటవీ వనరుల పటాన్ని తయారు చేసే ప్రక్రియ:


అటవీ వనరుల పటాన్ని తయారు చేయడానికి, ముందు, అందరికీ అనువైన ప్రదేశాన్ని ఎంచుకోవాలి. సమావేశ తేదీ, సమయం గురించి సమాచారం ముందస్తుగా గ్రామస్థులకు తెలియజేయాలి. మ్యాప్లు తయారు చేయడానికి అవసరమైన ముగ్గు పిండి, చాక్ పీస్ ముక్కలు, రంగులు, పొడవైన కొమ్మ, కాగితపు ప్లేట్లు లేదా పొడిని కలపడానికి కుండలు అందుబాటులో ఉంచుకోవాలి. సూచికలు కూడా అందుబాటులో ఉంచుకోవాలి.



నీటి వనరులు, ఆలయాలు, మసీదులు, చర్చిలు, రహదారులు, ప్రభుత్వ భవనాలు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాలకు ప్రత్యేక రంగులతో గుర్తించాలి. మహిళలు, పెద్దలు మరియు యువతీ యువకులు సమావేశాల్లో పాల్గొనేలాగా ప్రోత్సహించాలి. నిర్వాహకులు గ్రామస్థులు చెప్పేది శ్రద్ధగా వినాలి మరియు దాన్ని సరిగ్గా పరిశీలించాలి. వారు మాట్లాడుతున్నప్పుడు నిర్వాహకులు అడ్డుకోకూడదు మరియు వారి సూచనలను స్వీకరించాలి. మ్యాపు గ్రామస్థులచే గీయించబడేలా చూసుకోవాలి.

## గ్రామ పెద్దల వాంగ్మూలం:

గ్రామంలో వున్న వయసులో పెద్ద వారు, సాముదాయక అటవీ వనరులను నిర్ధారించడానికి ఒక వాంగ్మూలం ఇవ్వాలి. దీనితో పాటు, గ్రామ పెద్ద యొక్క వయసును నిర్ధారించడానికి అతని/ఆమె ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఓటరు గుర్తింపు కార్డుల ఫొటోకాపీలు సమర్పించాలి.



## సాముదాయక అటవీ హక్కుల ఉమ్మడి ధృవీకరణ కోసం అభ్యర్థన:

గ్రామసభ/అటవీ హక్కుల కమిటీ, వారు నిర్ణయించుకున్న తేదీలో అటవీ హక్కుల దావాల ధృవీకరణ కు హాజరు కావలసిందిగా అటవీ, రెవెన్యూ మరియు గిరిజన సంక్షేమ శాఖ అధికారులను కోరుతూ ఒక అభ్యర్థన చేయాలి. గ్రామ సభ/అటవీ హక్కుల కమిటీ, ఉమ్మడి ధృవీకరణ కోసం చేసిన అభ్యర్థనకు సంబంధించి అధికారుల నుండి రసీదు తీసుకోవాలి. అభ్యర్థన పత్రంపై అందరి అధికారుల సంతకాలు మరియు ముద్రలు తీసుకోవాలి. అధికారులు నిర్దేశిత తేదీలో హాజరైతే, ఉమ్మడి ధృవీకరణ నివేదికను తయారు చేయాలి.

అధికారులు నిర్దేశిత తేదీలో ఉమ్మడి ధృవీకరణ కోసం రాకపోతే, రెండవసారి అభ్యర్థన చేసుకోవాలి. రెండవసారి ఉమ్మడి ధృవీకరణ కోసం అభ్యర్థన పత్రం రూపొందించాలి. అటవీ హక్కుల కమిటీ సభ్యులు మరోసారి అదే ఫొటోకాపీపై అన్ని అధికారుల సంతకాలు మరియు అధికారిక ముద్రలతో అంగీకార రసీదు పొందాలి. ఉమ్మడి ధృవీకరణ నిర్వహించడానికి 10 నుంచి 15 రోజుల సమయం ఉండాలి.

## ప్రత్యేక రెండవ గ్రామ సభ నిర్వహణకు సమాచారం:

సాముదాయక అటవీ వనరులపై హక్కుల గుర్తింపు కోసం అభ్యర్థనలు ఆమోదించడానికి మరియు SDLCకి సమర్పించడానికి గ్రామసభ నిర్వహించాలి. అభ్యర్థనలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, సర్పంచ్/పంచాయతీ కార్యదర్శి గ్రామ సభ సభ్యులందరికీ ఒక నోటీసు/ఉత్తరం ఇవ్వాలి. గ్రామ సభ ఈ నోటీసుకి/ఉత్తరానికి అటవీ హక్కుల కమిటీకి మరియు సంబంధిత అధికారులకు ఒక కాపీ ఇవ్వాలి. అంగీకారంగా, అన్ని సంబంధిత వ్యక్తుల సంతకాలు అదే ఫొటోకాపీపై తీసుకోవాలి. సమాచారం కలిగిన ఉత్తరం గ్రామ పంచాయతీ కార్యాలయం, పాఠశాల, అంగన్వాడి మరియు ఇతర బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించాలి. సంబంధితులకి సమాచారం కలిగిన ఉత్తరం ఇచ్చిన 10 నుంచి 15 రోజుల తర్వాత మాత్రమే గ్రామసభ నిర్వహించాలి.

**ప్రత్యేక రెండవ గ్రామ సభ తీర్మానం:**
(సంబంధిత అధికారులు ఉమ్మడి ధృవీకరణకు వచ్చినప్పుడు)


సాముదాయక అటవీ వనరులపై హక్కుల గుర్తింపు కోసం అభ్యర్థనలను ఆమోదించడానికి మరియు SDLCకి సమర్పించడానికి, సర్పంచ్ నేతృత్వంలో గ్రామసభ నిర్వహించాలి. అటవీ హక్కుల కమిటీ అందించిన దావాలను గ్రామ సభ సభ్యుల ముందు ఉంచాలి. గ్రామ సభ నిర్వహించడానికి కావలసిన 2/3 సభ్యులు ఉన్నారా లేదా చూసుకోవాలి. సభ్యులు దావాలను తనిఖీ చేసి, అవి ఆమోదించే ముందు ఆధారాలు మరియు ప్రమాణాలను పరిశీలించాలి. గ్రామ పెద్దల వాంగ్మూలం కూడా తీసుకోవాలి.

గ్రామసభ నిర్ణయించిన నిర్దిష్ట తేదీలో SDLCకి దావాలను సమర్పించడానికి తీర్మానం చేయాలి. అధికారులు ఉమ్మడి ధృవీకరణకు రాకపోతే, నిర్దిష్ట ఫార్మాట్‌లో తీర్మానం చేయాలి. గ్రామ సభలో హాజరైన అందరి సంతకాలు తీసుకోవాలి.

## అటవీ హక్కుల కోసం దావా వేయడానికి వ్యవధి:


**అటవీ హక్కుల దరఖాస్తు పెట్టుకొనుటకు ముగింపు తేదీ లేదు.**
ఎప్పుడైనా దరఖాస్తు పెట్టుకోవచ్చు, దరఖాస్తు పెట్టిన తేదీ నుంచి 90 రోజుల వ్యవధిలో లో పట్టా పొందవచ్చు.

రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయం మీద అసంతృప్తి ఉంటే, **బాధితులు నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టు లేదా సుప్రీం కోర్టులో రిట్ పిటిషను దాఖలు చేయవచ్చు.**



# అటవీ హక్కుల దావా దరఖాస్తు విధానము

1. RoFR 2006 చట్టం ప్రకారం, నిబంధన 11 (1) (a) లో గ్రామ సభ అటవీ హక్కుల దావా ప్రక్రియ కోసం అటవీ హక్కుల కమిటీ (FRC) ని ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీ అటవీ హక్కుల దరఖాస్తుల కోసం గడువు కూడా తెలియజేస్తుంది.
2. దరఖాస్తుల స్వీకరణ: గ్రామ సభ ఇచ్చిన గడువులోపు, FRC ప్రజల నుండి వ్యక్తిగత లేదా ఉమ్మడి హక్కుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తుంది. దరఖాస్తు వ్యక్తిగతమైనదా, లేక ఉమ్మడి/గ్రామానిదా అనే విషయాన్ని గ్రామ సభ తీర్మానం చేస్తుంది.
3. తీర్మానం చేసిన తర్వాత గ్రామ సభ , SDLC (సబ్ డివిజన్ లెవల్ కమిటీ) కి సమర్పిస్తుంది, SDLC గ్రామ సభ ద్వారా ఆమోదించబడిన క్లెయిమ్‌లను 30 రోజుల్లోగా ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. ఒకవేళ తిరస్కరిస్తున్నట్టు అయితే, దానికి గల కారణాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేయాలి.
4. గ్రామ సభకు సిఫార్సు చేయబడిన దావాను ఆమోదించడం లేదా సవరించడం లేదా తిరస్కరించడం వంటి తీర్మానాన్ని చేస్తుంది.
5. గ్రామ సభ తీర్మానంతో ఏకీభవించని హక్కుదారులు 60 రోజులలోపు ఉప-డివిజన్ స్థాయి కమిటీకి అప్పీల్ దాఖలు చేయవచ్చు. వారు దీని మీద విచారణ జరుపుతారు. విచారణ తేదీ సంబంధిత గ్రామసభకు మరియు హక్కుదారుకు 15 రోజుల ముందు నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.
6. ఇలా అప్పీల్ చేసినప్పుడు సబ్ డివిజనల్ కమిటీ అంగీకరించని పక్షంలో, వారి పరిశీలనలను పేర్కొంటూ, పునఃపరిశీలన కోసం తిరిగి గ్రామసభకు పంపించవచ్చు. 30 రోజుల్లో గ్రామసభ నిర్వహించి దావాను అంగీకరిస్తే, అప్పీలు పరిష్కారం అవుతుంది. ఒకవేళ దీనిని గ్రామ సభ తిరస్కరించి తిరిగి ఉప-డివిజనల్ స్థాయి కమిటీకి పంపించిన యెడల, ఆ కమిటీ అంగీకరించడం కానీ, తిరస్కరించడం కానీ చేస్తుంది.
7. ఒకవేళ అటవీ హక్కుల విషయంలో గ్రామసభల మధ్య వివాదాలు వస్తే, ఉప-డివిజనల్ స్థాయి కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కరిస్తుంది. ఒక వేళ ఉప-డివిజనల్ స్థాయి కమిటీ దావాలు వ్యతిరేకంగా ఏదైనా తీర్మానాలు చేస్తే, ఆ తిరస్కరణకు లేదా దావాలో చేసిన మార్పులకు కారణాలు హక్కుదారులకు తెలుప వలసి ఉంటుంది. దీని వలన హక్కుదారులు జిల్లా స్థాయి కమిటీకి 60 రోజుల లోపు అప్పీలు చేసుకునే అవకాశం ఉంటుంది.
8. జిల్లా స్థాయి కమిటీ గ్రామసభకు మరియు దరఖాస్తుదారునికి 15 రోజుల ముందు నోటీసు ఇచ్చి అప్పీల్ ను విచారిస్తుంది.
9. ఒక వేళ జిల్లా స్థాయి కమిటీ అప్పీలును అంగీకరించని యెడల సబ్-డివిజనల్ కమిటీకి తిరిగి లేదా గ్రామసభకు దాని పునఃపరిశీలన కోసం పంపవచ్చు.
10. ఉప-డివిజనల్ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా స్థాయి కమిటీ ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు లేదా సవరించవచ్చు.
11. ఒకవేళ తీర్మానాల విషయంలో సబ్-డివిజనల్ స్థాయి కమిటీల మధ్యలో వివాదాలు వస్తే, జిల్లా స్థాయి కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి పరిష్కరిస్తుంది. తర్వాత జిల్లా స్థాయి కమిటీ ఈ హక్కులని రికార్డులలో పొందు పరిచేందుకు ఉత్తర్వులు జారీ చేస్తుంది.
12. అటవీ హక్కుల తీర్మానాలపై తుది నిర్ణయం తీసుకునే అధికారం జిల్లా స్థాయి కమిటీకి ఉంటుంది.



# అనుబంధం - 1

## ఫార్మ్-B మరియు ఫార్మ్-C దావా దాఖలు చెక్‌లిస్ట్

తేదీ:........................

గౌరవనీయులైన
అధ్యక్షులు,
ఉప డివిజినల్ స్థాయి కమిటీ (SDLC)........................
-------------------------------- జిల్లా.

విషయం :- గిరిజన మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసితుల అటవీ హక్కుల గుర్తింపు

చట్టం , 2006 మరియు సవరించిన నూతన నిబంధనలు – 2012 రూల్ 12 ప్రకారం సాముదాయక అటవీ వనరుల పై దరఖాస్తుని ని ఉప డివిజనల్ స్థాయి కమిటీ(SDLC)కి సమర్పించుట కొరకు దరఖాస్తు.

గౌరవనీయులైన ఆర్యా !

--------------- గ్రామ సభ సభ్యులైన మేము తమరికి విన్నవించుకోవడం ఏమనగా మా అటవీ పరిధిలో ఉన్న సాముదాయక అటవీ వనరులు అటవీ హక్కుల కమిటీ సహకారంతో గుర్తించడం జరిగింది. అటవీ హక్కుల కమిటీ ద్వారా సాముదాయక అటవీ వనరుల హక్కు పొందుట కొరకు దరఖాస్తు (క్లెయిమ్)ను మా గ్రామసభ -------------- తేది నాడు ఆమోదించడమైనది. తదుపరి చర్యల కొరకు దరఖాస్తుని (క్లెయిమ్) ఉప డివిజినల్ స్థాయి కమిటీకి (SDLC) మా గ్రామసభ ద్వారా సమర్పిస్తున్నాము.

ఈ క్రింది డాక్యుమెంట్లు సమర్పించడమైనది.

| క్రసం | పత్రము పేరు | ఒరిజినల్ | జిరాక్స్ |
|---|---|---|---|
| 1 | ఫార్మ్-B దావా ఫారం (నిబంధనలు/సెక్షన్ 11 (1)(a) మరియు (4)) Annexures 1-5 | ✓ | |
| 2 | ఫార్మ్-C( సాముదాయక హక్కుల కోసం దావా ఫారం ) | ✓ | |
| 3 | సాముదాయక అటవీ వనరుల చిత్ర పటము | ✓ | |
| 4 | గ్రామ పెద్దల వాంగ్మూలం | ✓ | |
| 5 | ప్రత్యేక రెండవ గ్రామ సభ నిర్వహణకు సమాచార లేఖ | ✓ | |
| 6 | మొదటి గ్రామ సభ తీర్మానం | | ✓ |
| 7 | సాముదాయక అటవీ హక్కుల దావా దాఖలు ఫారం | ✓ | |
| 8 | అటవీ వనరుల ధృవీకరణ దరఖాస్తు (ఉమ్మడి ధృవీకరణ) | ✓ | |
| 9 | అటవీ వనరుల ధృవీకరణ దరఖాస్తు (ఉమ్మడి ధృవీకరణ) - రిపోర్టు | | |
| 10 | రెండవ అటవీ వనరుల ధృవీకరణ దరఖాస్తు (ఉమ్మడి ధృవీకరణ) | ✓ | |
| 11 | మొదటి గ్రామ సభ నిర్వహణకు సమాచార లేఖ | ✓ | |
| 12 | రెండవ గ్రామ సభ తీర్మానం( దరఖాస్తు ఆమోదం కోసం ) | | ✓ |
| 13 | ఇతర ఆధారాలు (ఇతర పత్రాలు ) | | |
| 14 | GPS మ్యాప్ | ✓ | |

గ్రామస్థులు /గ్రామ సభ సభ్యులు

# ఫారం - ఎ (Form - A)
## (నిబంధన 6(1))
## అటవీ భూమిపై హక్కు కోసం క్లయిమ్ (ధరఖాస్తు)
(నిబంధన 11 (1) (ఎ) మరియు (4) ప్రకారం)

**1 .అర్జీ దారుల పేర్లు(భార్య భర్తల పేర్లు):**
**2. తల్లి/తండ్రి పేరు :**
**3. చిరునామా:**
**4. గ్రామము:**
**5. గ్రామా పంచాయితీ:**
**6. మండలం:**
**7. జిల్లా :**
**8.**

(ఎ) అటవీ ప్రాంతాల్లో నివసిస్తు న్న గిరిజన జాతులు : అవును/కాదు (గిరిజన తెగ ధృవీకరణ పత్రము జత చేయండి)
(బి) అటవీ ప్రాంతాల్లో సాంప్రదాయంగా నివసిస్తున్న ఇతరులు: అవును/కాదు
(భర్త లేక భార్య గిరిజనులు అయితే గిరిజన తెగ ధృవీకరణ పత్రము జత చేయండి)

**భూమిపై దావా స్వభావం**
1. ఆధీనంలో ఉన్న అటవీ భూమి విస్తీర్ణం:
ఎ) నివాస స్థలం
బి) వ్యవసాయం కోసం
- (సెక్షన్ 3 (1) (a) )
2. వివాదంలో ఉన్న భూములు, ఏవైనా ఉంటే
- (సెక్షన్ 3 (1) (f) )
3. పట్టాలు/ లీజులు/గ్రాంట్లు, ఏవైనా ఉంటే
4. పునరావాసం కోసం భూమి, లేదా ప్రత్యామ్నాయ భూమి ఏమైనా ఉంటె
- (సెక్షన్ 3 (1) (m) )
5. నష్ట పరిహారం ఇవ్వకుండా ప్రభుత్వం తీసుకున్న భూమి వివరాలు
- (సెక్షన్ 4 (8) )
6. గ్రామాలలో ఉన్న అటవీ భూమి విస్తీర్ణం, ఏమైనా ఉంటే
- (సెక్షన్ 3 (1)(h) )
7. ఇంకా సాంప్రదాయ హక్కులు, ఏవైనా ఉంటే
- (సెక్షన్ 3 (1)(I))
8. మద్దతు కోసం సాక్ష్యాలు
- (నిబంధన 13)
9. ఇతర సమాచారం

**అర్జీదారుని(ల) సంతకము / వేలు ముద్ర**

షెడ్యూల్డ్ తెగల మరియు ఇతర సాంప్రదాయ
అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం
భారత ప్రభుత్వం
గిరిజన మంత్రిత్వ శాఖ

# ఫారం - బి (Form - B)
## సాముదాయక హక్కుల కోసం క్లయిమ్ (ధరఖాస్తు)
(నిబంధన 11 (1) (ఎ) మరియు (4) ప్రకారం)

**1. అర్జీదారు/అర్జీ దారుల పేరు (పేర్లు):**
(ఎ) అటవీ ప్రాంతాల్లో నివసిస్తు న్న గిరిజన జాతులు : అవును/కాదు
(బి) అటవీ ప్రాంతాల్లో సాంప్రదాయంగా నివసిస్తున్న ఇతరులు: అవును/కాదు
**2. గ్రామము :**
**3. గ్రామ పంచాయితీ :**
**4. తాలుక / తహసిల్ /మండలం :**
**5. జిల్లా :**

**సామాజిక హక్కులు అనుభవిస్తున్న విధానం:**

**1. నిస్తార్ (జమిందారి) లాంటి సాముదాయక హక్కు ఉంటే:** (సెక్షన్ 3(1)(బి) ప్రకారం)

రాజా స్థానాలు, జమిందారీ వ్యవస్థలు లేదా ఇంకా అటువంటి పాలనా వ్యవస్థల కింద వివిధ రకాల పేర్లతో పిలువబడే నిస్తార్ వంటి సాముదాయక హక్కులు ఏ ప్రాంతంలో ఉన్నాయో, ఎన్ని ఎకరాల్లో, ఎంత విస్తీర్ణంలో ఉన్నాయో వ్రాయాలి.

**2. చిన్నతరహా/మైనర్ అటవీ ఉత్పత్తులపై హక్కులు ఉంటే (చట్టం సెక్షన్ 3(1)(సి) ప్రకారం)**

గ్రామ సరిహద్దులలో సాంప్రదాయకంగా సేకరిస్తూ వస్తున్న ఆటవీ ఉత్పత్తులపై వివిధ రకాల యాజమాన్యపు హక్కు[లు - వాటిని సేకరించే, వినియోగించే, విక్రయించే హక్కులు. అటవీ ఉత్పత్తులలో ఎక్కువగా ఏవి ఉన్నాయో, మధ్యస్తంగా ఏవి ఉన్నాయో, తక్కువగా ఏవి ఉన్నాయో వ్రాయాలి. వెదురు ఉంటే ఎన్ని ఎకరాలలో, ఎంత విస్తీర్ణంలో ఉందో, ఏ వనరులు ఏ ప్రాంతంలో ఉన్నాయో వ్రాయాలి.

**3. సామాజిక హక్కులు (చట్టం సెక్షన్ 3(1)(డి) ప్రకారం)**

**(ఎ) నీటి వనరుల నుండి లభించే చేపలు - ప్రస్తుతం ఉపయోగిస్తున్నవి లేదా అర్హత గలవి. చేపలు, నీటి వనరుల వివరాలు, ఎన్ని కుంటలు/గెడ్డలు, చెరువులు, కాలువలు (పెద్దవి - 8 ఎకరాలు పైబడినవి, మధ్యస్త 3-8 ఎకరాల లోపు, చిన్నవి - 3 ఎకరాల లోపు) ఎన్ని ఎకరాలు ఉన్నాయో వ్రాయాలి.**

ఏ ప్రాంతంలో ఉన్నాయో రాయాలి, నాలాలు, కాలువలు గెడ్డలుగా పిలువబడే నీటి వనరుల పొడువు , లోతు , వెడల్పు , పొడవు వ్రాయాలి.

**(బి) పశువుల మేపడానికి పచ్చిక బయళ్ళ పైన పశుగ్రాశం ఉంటే, ఏ ప్రాంతంలో ఎన్ని ఎకరాలు ఉన్నాయో వ్రాయాలి.**

**(సి) సంచార తెగలు మరియు పశు పోషకుల సాంప్రదాయ వనరులు ఏమైనా ఉంటే**
(స్థిర నివాసులు, లేదా సంచారులు), సాంప్రదాయకంగా ఆయా ఋతువుల్లో లభించే వనరులపై సంచార తెగల, పశు పోషణ వృత్తిగా కల సామూహాలకూ హక్కులు, ఏ ప్రాంతం లో వుంది, ఎన్ని ఎకరాలలో వుంది వ్రాయాలి. చట్టం 10 నే సెక్షన్ 3(1)(5)) రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లేదా స్థానిక అధికార వ్యవస్థల ద్వారా పట్టాల రూపంలోనూ, లీజుల రూపంలోనూ, గ్రాంటుల రూపంలోనూ, ఇచ్చిన అటవీ భూములపై సంపూర్ణ హక్కుదారులు గా చేసేందుకు వీలు కల్పించే హక్కులు ఉంటే వ్రాయాలి.

4. నివాసిత సామాజిక హక్కులు (PVTGs, ప్రత్యేకంగా అన్యాయానికి గురైన గిరిజన జాతుల కొరకు) ఏమైనా ఉంటే (చట్టం సెక్షన్ 3 (1) (ఇ) ప్రకారం) ప్రత్యేకంగా అన్యాయానికి గురైన గిరిజన జాతుల ఆధీనంలో ఉన్న నివాసిత ప్రాంతాల పై హక్కులు. ఏ ప్రాంతంలో ఉన్నాయి. ఎన్ని ఎకరాలు ఉన్నాయో వ్రాయాలి.

5. జంతు, వృక్ష, జీవ వైవిధ్యం(బయోడైవర్సిటీ), సాంప్రదాయక జ్ఞానం, మేధోసంపత్తి హక్కులు ఏమైనా ఉంటే (చట్టంలోని సెక్షన్ 3 (1) (కె) ప్రకారం) దుంపలు, వేర్లు, మందు మొక్కలు, ఔషధ విలువలు, సాంప్రదాయకంగా ఎలా వాడుతారు జంతువులు, పక్షులను ఎలా సంరక్షణ చేస్తున్నారు.

(మనుష్యులకు, పశువులకు ఉపయోగపడే మందు మొక్కలు) ఏ ప్రాంతం లో ఉన్నాయి, ఎన్ని ఎకరాలు ఉన్నాయో వ్రాయాలి. (అనుబంధం 2 & 2.1 చూడాలి)

6. ఇతర సంప్రదాయ హక్కులు ఏవైనా ఉంటే.

(చట్టంలోని సెక్షన్ 3 (1) (ఎల్) ప్రకారం) (వన్యప్రాణుల వేట, లేదా వాటికి వల పన్నడం, వాటి శరీర భాగాలు వేరు చేయడం వంటి సాంప్రదాయక హక్కులు మినహా ఎ నుండి కె వరకు పేర్కొన్న నిబంధనల్లో ప్రస్తావించని మిగతా రకాల సాంప్రదాయ హక్కులు) ఏవైతే అటవీ ఆధారిత షెడ్యూల్డ్ తెగల వారూ, లేదా అనాధిగా అడవిపై ఆధారపడి అనుభవిస్తున్న హక్కులు, స్మశాన వాటికలు, పవిత్ర స్థలాలు, శిల్పాలు, పవిత్ర వృక్షాలు, సంప్రదాయబద్ధమైన ప్రాచీనకాలపు నిర్మాణాలు, ఉంటే ఏ ప్రాంతం లో ఉన్నాయి. ఎన్ని ఎకరాలు ఉన్నాయో వ్రాయాలి.

7. హక్కులకు సంబంధించిన సాక్ష్యాధారాలు

ఎ) (13 వ నిబంధన-ఎ) ఏ పేరుతో నైనా పిలిచే నిస్తార్ వంటి సామాజిక హక్కులు

బి) సాంప్రదాయ పశు మేత ప్రదేశాలు, వేర్లు, దుంపలు, పశుగ్రాసం, తినదగిన అటవీ ఫలాలు, ఇతర చిన్న తరహా ఉత్పత్తులు వంటివి సేకరించే ప్రదేశాలు, చేపలు పట్టే స్థలాలు, నీటి పారుదల వ్యవస్థ, మానవుల పశుపక్ష్యాదుల నీటి వనరులు, ఆయుర్వేద వైద్యులకు అవసరమయ్యే వనమూలికలు సేకరించే ప్రదేశాలు,

సి) స్థానిక సమాజం నిర్మించబడిన పాత కాలపు పాడు పడిన నిర్మాణాలు, పవిత్ర వృక్షాలు, వనాలు మరియు చెరువులు, లేక నదీ ప్రాంతాలు,స్మాశాన వాటికలు.

8. ఇంకేదైనా ఇతర సమాచారం ఉంటే (చుట్టుప్రక్కల గ్రామాల మధ్య సరిహద్దులు, అటవీ సరిహద్దులు, ఇరు గ్రామాలకు సంబంధించిన ఉమ్మడి వనరులు ఏమైనా ఉంటే ఇరు గ్రామాల అటవీ హక్కుల కమిటీ సభ్యులు నిర్ధారించుకొని వ్రాయాలి)

**అర్జీదారుని(ల) సంతకము / వేలు ముద్ర**

# చిన్నతరహా/మైనర్ అటవీ ఉత్పత్తుల వివరాలు

గ్రామం……………….

గ్రామ పంచాయతీ…………………

మండలం………………………


| క్ర. సంఖ్య | అటవీ ఫలసాయం పేరు | ఫల సాయం లభిస్తే ఎదురుగా టిక్ చేయండి | క్ర. సంఖ్య | అటవీ ఫలసాయం పేరు | ఫలసాయం లభిస్తే ఎదురుగా టిక్ చేయండి |
|---|---|---|---|---|---|
| I | **కాయలు** | | | | |
| 1 | ఉసిరికాయలు | | 8 | ముష్టి కాయలు | |
| 2 | చింతకాయలు | | 9 | కలివి కాయలు | |
| 3 | కుంకుడు కాయలు | | 10 | కొండ మామిడికాయ | |
| 4 | సీకా కాయ | | 11 | పనసకాయ | |
| 5 | కరక కాయలు | | 12 | నిమ్మ కాయలు | |
| 6 | వెలగకాయ | | 13 | తాని కాయలు | |
| 7 | గచ్చ కాయలు | | 14 | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| II | పండ్లు | | | | |
| 1 | చింతపండు | | 15 | నేరేడు పండ్లు | |
| 2 | నల్ల జీడి పండు | | 16 | రామాఫలం | |
| 3 | తునికి పండ్లు | | 17 | సీతాఫలం | |
| 4 | పల పండ్లు | | 18 | మారేడు పండ్లు | |
| 5 | వెలగ పండ్లు | | 19 | దేవదారి పండ్లు | |
| 6 | మేడి పండ్లు | | 20 | బలుసు పండ్లు | |
| 7 | కొండ రేగు పండ్లు | | 21 | జిగులిక పండ్లు | |
| 8 | పరికి పండ్లు | | 22 | పనస పండ్లు | |
| 9 | కలివి పండుల | | 23 | కొండ మామిడి పండు | |
| 10 | నాగజెముడు పండ్లు | | 24 | నక్కెర పండ్లు | |
| 11 | కొమ్మి పండ్లు | | 25 | జానపండ్లు | |
| 12 | బిక్కి పండ్లు | | 26 | చికిమిటి పండ్లు | |
| 13 | ఇర్కి పండ్లు | | 27 | నిమ్మి పండ్లు | |
| 14 | నేల ఈత పండ్లు | | 28 | మొర్రి పండ్లు | |
| III | గింజలు (విత్తనాలు) | | | | |
| 1 | పనస విత్తనాలు | | 8 | ముష్టి గింజలు | |
| 2 | కుసుమ గింజలు | | 9 | చిల్లగింజలు | |
| 3 | వేప గింజలు | | 10 | ఉసిరి గింజలు | |
| 4 | చింత గింజలు | | 11 | ఇండిగ పిక్కలు | |
| 5 | అడ్డ పిక్కలు | | 12 | కానుగ గింజలు | |
| 6 | నేరేడు గింజలు | | 13 | గురివింద గింజలు | |
| 7 | సార గింజలు | | 14 | | |
| IV | ఆకులు | | | | |
| 1 | కరివేపాకు | | 8 | మోదుగ ఆకులు | |
| 2 | చింతాకు | | 9 | అడ్డాకులు | |
| 3 | బొద్ది ఆకు | | 10 | తునికి ఆకులు | |
| 4 | దేవదారి ఆకు | | 11 | జిల్లేడు | |
| 5 | దొగ్గలి ఆకు | | 12 | నల్లేరు(వజ్రవల్లి ) | |
| 6 | నేలవేము | | 13 | సరస్వతి ఆకు | |
| 7 | పొడపత్రి | | 14 | ఉత్తరేణి | |
| V | దుంపలు-వేర్లు | | | | |
| 1 | చెంచు గడ్డ | | 8 | నాగలి దుంప | |
| 2 | సుగంధ వేర్లు | | 9 | మధన గడ్డ | |
| 3 | పిండి దుంపలు | | 10 | వెదురు కొమ్ములు | |
| 4 | తీగ దుంపలు | | 11 | పులిసేద దుంప | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 5 | తెల్ల ఈశ్వరి వేర్లు | | 12 | రెల్ల చెక్క | |
| 6 | నల్ల ఈశ్వరి వేర్లు | | 13 | శతావరి | |
| 7 | అడ్డనార | | | | |
| VI | **గమ్ము-బంక** | | | | |
| 1 | గుగ్గిలం బంక | | 4 | తిరుమాన్ బంక | |
| 2 | తప్సి బంక | | 5 | వేప బంక | |
| 3 | కోవెల్ బంక | | 6 | తుమ్మ బంక | |
| VII | **తేనె – మైనం** | | | | |
| 1 | అడవి తేనే | | 4 | మైనం | |
| 2 | రాతి తేనె | | 5 | లక్క | |
| 3 | పుట్టతేనె | | 6 | చెట్టు తేనె (చిన్నది ) | |
| VIII | **పూలు – గడ్డి- చీపురు** | | | | |
| 1 | ఇప్పపువ్వు | | 4 | కోపిరి గడ్డి | |
| 2 | అడవి చీపురు | | 5 | బోధ గడ్డి | |
| 3 | తంగేడు చెక్క | | 6 | కొండ చీపుర్లు | |
| IX | **వెదురు – ఇతరములు** | | | | |
| 1 | అడవి పుట్టగొడుగులు | | 1 | వెదురు | |
| 2 | ఉసుళ్ళు | | 2 | | |
| 3 | అడవి పురుగులు | | 3 | | |

## నోట్:

1. పైన తెలిపిన అటవీ ఉత్పత్తులు గాక మీ పరిసరాల్లో ఇంకేమైనా లభిస్తున్నాయా అని ఆ కాలం ఎదురుగా టిక్ చేయండి.
2. ఎక్కువగా దొరికితే 3 టిక్‌లు చేయండి, మధ్యస్థంగా దొరికితే 2 టిక్‌లు చేయండి. తక్కువగా దొరికితే ఒక టిక్ చేయండి.
3. ఏమి దొరక్కపోతే ఆ కాలం వదిలివేయండి, ఏమీ వ్రాయవద్దు.



# జంతు, వృక్ష, జీవన(బయోడైవర్సిటీ) వైవిధ్యం, సాంప్రదాయక జ్ఞానం, మేధో సంపత్తి హక్కులు

(చట్టంలోని సెక్షన్ 3 (1) (కె) ప్రకారం)

గ్రామపంచాయతీ:

గ్రామం

మండలం

| క్ర.సం | సాంప్రదాయంగా ఉపయోగించే విధానం, పద్ధతులు మరియు వివరణ | |
|---|---|---|
| 1 | **జంతువులు:** | |
| 2 | **పక్షులు:** | |
| 3 | **సరీసృపాలు (పాకే జీవులు):** | |
| 4 | **కీటకాలు:** | |
| 5 | **సాంప్రదాయ జ్ఞానం:** | |
| 6 | **మేధో సంపత్తి హక్కులు:** | |

**ఉదా:**

1. **జంతువులు:** ఎలాంటి జంతువులు ఎన్ని రకాలు ఉన్నవి
2. **పక్షులు:** ఎన్ని రకాలు ఎగిరేవి, ఎగరలేనివి, నడిచేవి,
3. **సరీసృపాలు:** బల్లి, పాములు, పురుగులు, పాకేవి మొదలైనవి.
4. **కీటకాలు:** వానపాము, నత్త, చీమ మొదలైనవి.
5. **సాంప్రదాయక జ్ఞానం:** ఔషధ విలువలు కలిగిన చెట్లు, మందు మొక్కలు, దుంపలు, వేర్లు, తీగలు, ఆకులు, కాయలు మనుష్యులకు, పశువులకు ఎలాంటి వైద్యం చేస్తారు. సాంప్రదాయకంగా ఎలా వాడుతారు. నీటి వనరుల యాజమాన్యం ఎలా చేస్తారు.
6. **మేధో సంపత్తి హక్కులు:** (ప్రత్యేక పరిజ్ఞానం మేము మాత్రమే చేయగలము అనుకున్నవి) పండగలు, వ్యవసాయ పరిజ్ఞానం, జంతువులు, పక్షులను ఎలా రక్షణ, సంరక్షణ చేస్తున్నారు మొదలైనవి.



# ఫారం-సి

సామాజిక అటవీ వనరుల హక్కులకోసం క్లెయిమ్ ఫారమ్ (ధరఖాస్తు) )

చట్టంలో 3(1)(i), నిబంధన 11 (1),4 (a ) చూడాలి.

**1. గ్రామం/ గ్రామసభ పేరు :**

**2. గ్రామ పంచాయితీ పేరు :**

**3. తహసిల్ /తాలూకా పేరు :**

**4. జిల్లా పేరు**

**5. గ్రామసభ సభ్యుల పేర్లు (ఆయా షెడ్యూల్డ్ జాతుల/ ఇతర అటవీ వాసుల హోదా/స్థాయి వారి పేర్ల పక్కన చేర్చి పత్యేక పత్రం జతపరచాలి, ఇచ్చిన పార్మాట్ లో స్థలం సరిపడకపోతే ఇంకొక ఫార్మాట్ జతచేయవలెను).**

సదరు క్లైయిమ్ చేసేందుకు కొద్ది మంది షెడ్యూల్డ్ తెగలు, తదితరులు హాజరైతే చాలు. కింద సంతకం చేసిన మేము ఈ గ్రామసభ ఆదివాసులం, కింద పేర్కొన్న ప్రాంతం యొక్క పటం చేర్చిన మా సామాజిక అటవీ వనరులపై మా హక్కులను గుర్తించాల్సిందిగా తీర్మానిస్తూ క్లెయిమ్ చేస్తున్నాము.సామాజిక అటవీ వనరుల ప్రాంతం, గుర్తులు, సాంప్రదాయంగా ఉన్న, రూపొందించిన గ్రామ సరిహద్దులు, పశువులు మేత మేసే స్థలాలు, సంప్రదాయకంగా ఆయా ప్రాంతాల్లో హక్కు కలిగి ఉండి, అటవీ వనరులను పెరిగేలా చూస్తూ, ఉపయోగిస్తున్న వివరం, వెరసి ఒక పటాన్ని జతపరచబడినది.

(ఈ సరిహద్దులు అధికార గుర్తులు గల సరిహద్దులతో పోలి వుండనవసరం లేదు.)

**6. ఖాస్రా విభాగం/ నెం.(ఉంటే, తెలిస్తే) కంపార్ట్మెంట్ నెంబర్. మొత్తం అటవీ హద్దుల మొత్తం విస్తీర్ణం వ్రాయాలి.**

**7. సరిహద్దుల గ్రామాలు 1, 2, 3, తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం హద్దులు వ్రాయాలి**

**8. సహకరించే రుజవుల జాబితా (నిబంధన 13 చూడండి)**

ఎ) ఏ పేరుతో నైనా పిలిచే నిస్తార్ వంటి సామాజిక హక్కులు.

బి) సాంప్రదాయ పశు మేత ప్రదేశాలు, వేర్లు, దుంపలు,పశుగ్రాసం, తినదగిన అటవీ ఫలాలు, ఇతర చిన్న తరహా ఉత్పత్తులు వంటివి సేకరించే ప్రదేశాలు, చేపలు వేట స్థలాలు, నీటిపారుదల వ్యవస్థ, మానవుల పశుపక్ష్యాదుల నీటి వనరులు, ఆయుర్వేద వైద్యులకు అవసరమయ్యే వనమూలికలు సేకరించే ప్రదేశాలు.

సి) స్థానిక సమాజం నిర్మించబడ్డ పూర్వపు పాడు పడ్డ నిర్మాణాలు, పవిత్ర వృక్షాలు, వనాలు మరియు చెరువులు, లేక నదీ ప్రాంతాలు, స్మశాన వాటికలు.

**అర్జీదారుల సంతకము /వేలు ముద్ర(లు)**

# ఫారం-సి

**సామాజిక అటవీ వనరుల హక్కుల కోసం క్లెయిమ్ ఫారమ్ వెనుక వైపు లో వుండే ఫార్మాట్ లో గ్రామంలో నివసిస్తున్న కుటుంబ సభ్యుల పేర్లు మరియు ఈ క్రింద తెలిపిన పూర్తి వివరాలు నింప వలెను పేపర్ సరిపడకపోతే అదనపు పేపర్స్ వాడుకోవలెను, ఆ గ్రామానికి చెందిన ఓటర్ లిస్టు జత పరచవలెను.**

**కుటుంబాల వారిగా గ్రామసభ సభ్యుల వివరాలు:**

| క్ర. సం | కుటుంబ యజమాని పేరు | తండ్రి/భర్త పేరు | హోదా | లింగం స్త్రీ/ పురుషుడు | కులం (తెగ) | వయసు |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |

పైన తెలిపిన సభ్యులనుండి

**శ్రీ / శ్రీమతి శ్రీమతి ........................ గారిని అధ్యక్షులుగా,**
**శ్రీ/ ............................ గారిని కార్యదర్శిగా**

ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడినది, అటవీ హక్కుల చట్టం ద్వారా సాముదాయక అటవీ వనరులు (క్లైయిమ్) ధరఖాస్తు ప్రక్రియ కొరకు అందరి అభిప్రాయాలను స్వీకరించి ఈ గ్రామసభలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మా గ్రామసభ పరిధిలో ఉన్న సాముదాయక అటవీ వనరులు ఏవైతే ఉన్నాయో (పసువులు మేతకు వెళ్లే దారులు) మేత మేసే స్థలాలు, గడ్డి, వేర్లు, దుంపలు, అడవిలోని కాయలు, పండ్లు ఇతర అటవీ ఆహారపు ఉత్పత్తులు, కలపేతర అటవీ ఫల సాయాలు (వెదురుతో పాటు సేకరించే ప్రాంతాలు (చట్టం 3, (సి) ప్రకారం) చేపలను పట్టే ప్రదేశాలు, నీటిపారుదల వ్యవస్థలు, మనుష్యులకు, పశువులకు నీరు అందించే వనరులు (చట్టం 3, 1 (డి) మరియు జీవ వైవిధ్యం మేధోసంపత్తి, సాంప్రదాయక విజ్ఞానానికి సంబంధించిన (చట్టం 3,1 (కె) ప్రకారం) వాటిని అటవీ హక్కుల చట్టం లోని సెక్షన్ (1) 3 ప్రకారం సాముదాయక అటవీ వనరులుగా మా గ్రామసభ ఆధీనంలో హక్కుగా పొందుటకై ఉమ్మడి నిర్ణయం తీసుకొంటూ ఈ అటవీ వనరులను సంరక్షించడంతో పాటు పునరుత్పత్తి కొరకు పాటుపడుతూ, తమ అవసరాల కొరకు వినియోగిస్తూ, నిరంతర యాజమాన్య పద్ధతులను అవలంబించ గలమని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

పైన పేర్కొన్న తీర్మాణం అనుసరించి అటవీ వనరుల పటాన్ని గుర్తించి ఫారం-బి, (రూల్ 11(1) (a) మరియు (4) ప్రకారం, ఫారం-సి, (చట్టంలోని 3(1((i), నిబంధన 11 (1),4 (a)) ద్వారా సంభందిత అధికారులకు క్లైయిమ్ చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోడవం జరిగింది.

దరఖాస్తు (క్లైయిమ్) ని ధృవీకరణ (జాయింటు వెరిఫికేషన్) చేయుట కొరకు.............. .తేదిని గ్రామసభ, అటవీ హక్కుల కమిటితో నిర్ణయించడమైనది.

గ్రామసభ సర్వ సభ్యుల సంతకాలు

సంతకం / వేలు ముద్ర

క్ర.సం. పేరు

# నమూనా లేఖలు - గ్రామ సభ, ఉమ్మడి ధృవీకరణ, ఇతరములు

## సాముదాయక అటవీ వనరుల హక్కుల గుర్తింపు కొరకు ప్రత్యేక గ్రామసభ తీర్మాణం

తేదీ...................
గ్రామసభ పేరు:............................
గ్రామ పంచాయతీ:........................
జిల్లా:........................................

అటవీ హక్కుల గుర్తింపు చట్టం,2006 (రూల్ 4 (2) ప్రకారం) మా గ్రామసభ కోరం 2/3 వ వంతు హాజరై ఈ గ్రామసభకు ........................ ............సర్పంచ్ గారు అధ్యక్షత వహించి అటవీ హక్కుల గుర్తింపు చట్టం,2006 మరియు సవరించిన నూతన నిబంధనలు-2012 పై సభకు హాజరైన సభ్యులకు అవగాహన కల్పించడమైనది. రూల్స్ 2008 3(1) ప్రకారం అటవీ హక్కుల కమిటీ ఏర్పాటు చేయడమైనది.

....................................గ్రామసభ అటవి హక్కుల కమిటీ సభ్యుల వివరాలు

| క్ర. సంఖ్య | పేరు | తండ్రి / భర్త పేరు | లింగం స్త్రీ /పు | కులం(తెగ) | వయసు | హోదా |
|---|---|---|---|---|---|---|
| 1 | | | | | | |
| 2 | | | | | | |
| 3 | | | | | | |
| 4 | | | | | | |
| 5 | | | | | | |

పైన తెలిపిన సభ్యుల నుండి శ్రీ /శ్రీమతి .........................................గారిని అధ్యక్షులుగా, శ్రీ /శ్రీమతి .....................................గారిని కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడినది. అటవీ హక్కుల చట్టం ద్వారా సాముదాయక అటవీ వన రులు (క్లైయిమ్) ధరఖాస్తు ప్రక్రియ కొరకు అందరి అభిప్రాయాలను స్వీకరించి ఈ గ్రామసభలో నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మా గ్రామసభ పరిధిలో ఉన్న సాముదాయక అటవీ వనరులు ఏవైతే ఉన్నాయో (పశువుల మేతకు వెళ్లే దారులు) మేత మేసే స్థలాలు, గడ్డి, వేర్లు, దుంపలు, అడవిలో కాయలు, పండ్లు ఇతర అటవీ ఆహారపు ఉత్పత్తులు, కలపేతర అటవీ ఫలసాయాలు (వెదురుతో పాటు సేకరించే ప్రాంతాలు (చట్టం3,(సి) ప్రకారం) చేపలను పట్టే ప్రదేశాలు, నీటిపారుదల వ్యవస్థలు, మనుష్యులకు, పశువులకు నీరు అందించే వనరులు (చట్టం 3, 1 (డి) మరియు జీవవైవిద్యం మేధోసంపత్తి, సాంప్రదాయక విజ్ఞానానికి సంబందించిన (చట్టం 3,1 (కె) ప్రకారం) వాటిని అటవీ హక్కుల చట్టం లోని సెక్షన్ (1) 3 ప్రకారం సాముదాయక అటవీ వనరులుగా మా గ్రామసభ ఆధీనంలో హక్కుగా పొందుటకై ఉమ్మడి నిర్ణయం తీసుకొంటూ ఈ అటవీ వనరులను సంరక్షించడంతో పాటు పునరుత్పత్తి కొరకు పాటుపడుతూ, తమ అవసరాల కొరకు వినియోగిస్తూ, నిరంతర యాజమాన్య పద్ధతులను అవలంబించ గలమని గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.

పైన పేర్కొన్న తీర్మానం అనుసరించి అటవీ వనరుల పటాన్ని గుర్తించి ఫారం-బి, (రూల్ 11(1)(a) మరియు (4) ప్రకారం, ఫారం-సి, (చట్టంలోని 3(1((i), నిబంధన 11 (1),4 (a)) ద్వారా సంబంధిత అధికారులకు క్లైయిమ్ చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది .

దరఖాస్తు (క్లైయిమ్)ని ధృవీకరణ (జాయింట్ వెరిఫికేషన్) చేయుట కొరకు.........................తేది ని గ్రామసభ అటవీ హక్కుల కమిటీతో నిర్ణయించడమైనది.

గ్రామసభ సర్వ సభ్యుల సంతకాలు

సంతకం / వేలు ముద్ర

క్ర.సం. పేరు

## అటవీ భూమి పై వ్యక్తిగత హక్కులకై క్లెయిమ్ డాక్యుమెంట్లు గ్రామసభకు అప్పగింత లేఖ

**గౌరవ,** **తేదీ**
**గ్రామసభ /పంచాయతీ కార్యదర్శి గారికి,**
**..........................గ్రామము**

**........................గ్రామపంచాయతి**

**విషయం:** అటవీ హక్కుల చట్టం 2006, ప్రకారం సాముదాయక అటవీ వనరులు, సాముదాయక అటవీ హక్కుల పై ఫారం ఎ క్లెయిమ్ ల కొరకు రూపొందించిన దరఖాస్తు సమర్పించుట గురించి, గ్రామసభ సభ్యుల సమన్వయం తో క్లెయిమ్ ధరఖాస్తులు అటవీ హక్కుల కమిటీ రూపొందించుటకు అటవీ హక్కుల కమిటీ ని................ తేదీ నాడు గ్రామసభలో ఏర్పాటుచేసి అటవీ హక్కుల కమిటీ సభ్యులుకు క్లైయిమ్ రూపొందించే భాద్యత అప్పగించడమైనది. అటవీ హక్కుల చట్టం 2006, ప్రకారం వ్యక్తిగత అటవీ హక్కులు పొందుట కొరకు ఫారం- ఎ క్లెయిమ్ ల దరఖాస్తు చేయుటకై కమిటి సభ్యులు గ్రామసభ సభ్యుల సమన్వయంతో రూపొందించిన క్లైయిమ్ డాకుమెంట్లు అటవీ హక్కుల కమిటీ సభ్యులమైన మేము ...............................గ్రామసభకు ఈ లేఖ తో పాటు సమర్పించడమైనది.

ఇట్లు

అధ్యక్షులు - అటవీ హక్కుల కమిటీ

కార్యదర్శి - అటవీ హక్కుల కమిటీ

## సాముదాయక అటవీ హక్కులకై క్లెయిమ్ డాక్యుమెంట్లు గ్రామసభకు అప్పగింత లేఖ

**గౌరవ,** **తేదీ**
**గ్రామసభ /పంచాయతీ కార్యదర్శి గారికి,**
**...........................గ్రామము**

**........................గ్రామపంచాయతి**

**విషయం:** అటవీ హక్కుల చట్టం 2006, ప్రకారం సాముదాయక అటవీ వనరులు, సాముదాయక అటవీ హక్కుల పై ఫారం బి & సి క్లెయిమ్ ల కొరకు రూపొందించిన దరఖాస్తు సమర్పించుట గురించి, గ్రామసభ సభ్యుల సమన్వయం తో క్లెయిమ్ ధరఖాస్తులు అటవీ హక్కుల కమిటీ రూపొందించుటకు అటవీ హక్కుల కమిటీని................ తేది నాడు గ్రామసభలో ఏర్పాటుచేసి అటవీ హక్కుల కమిటీ సభ్యులుకు క్లైయిమ్ రూపొందించే భాద్యత అప్పగించడమైనది. అటవీ హక్కుల చట్టం 2006, ప్రకారం సాముదాయక అటవీ హక్కులు పొందుట కొరకు ఫారం - బి & సి క్లెయిమ్ ల ధరఖాస్తు చేయుటకై కమిటి సభ్యులు గ్రామసభ సభ్యుల సమన్వయంతో రూపొంధించిన క్లెయిమ్ డాక్యుమెంట్లు అటవీ హక్కుల కమిటీ సభ్యులమైన మేము ............................... గ్రామసభకు ఈ లేఖ తో పాటు సమర్పించడమైనది.

ఇట్లు

అధ్యక్షులు - అటవీ హక్కుల కమిటీ

కార్యదర్శి - అటవీ హక్కుల కమిటీ

## సాముదాయక అటవీ వనరుల ధృవీకరణ(జాయింట్ వెరిఫికేషన్) కొరకు అభ్యర్థన/ ధరఖాస్తు

**తేదీ.........**

**1. తహశీల్దార్ గారికి...................... మండలం**

**2. ఫారెస్ట్ రేంజ్ అధికారి గారికి...................................రేంజ్**

**విషయం**: షెడ్యూల్డ్ తెగల మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 మరియు సవరించిన నూతన నిబంధనలు 2012 రూల్ 12 ప్రకారంగా సాముదాయక అటవీ వనరుల ధృవీకరణ(జాయింట్ వెరిఫికేషన్ కొరకు) అటవీ హక్కుల కమిటీ ద్వారా ............... తేదీని నిర్ణయించడమైనది. పైన తెలిపిన తేదీ నాడు అటవీ శాఖ, రెవెన్యూ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖాధికారులు, అటవీ హక్కుల కమిటీతో పాటు క్లెయిమ్ ని ధృవీకరించగలరని కోరుచున్నాము.

గౌరవనీయులైన ఆర్యా!

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా సాముదాయక అటవీ వనరుల ధరఖాస్తులు దృవీకరణ (జాయింట్ వెరిఫికేషన్ కొరకు) అటవీ హక్కుల కమిటీ ద్వారా ............... తేదీని నిర్ణయించడమైనది. పైన తెలిపిన తేదీలో అటవీశాఖ, రెవెన్యూ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖాధికారులు, అటవీ హక్కుల కమిటీతో పాటు క్లెయిమ్ ని ధృవీకరించగలరు అని కోరుచున్నాము.

ఇట్లు

కార్యదర్శి - అటవీ హక్కుల కమిటీ

కార్యదర్శి - అటవీ హక్కుల కమిటీ

ఈ కార్యక్రమానికి హాజరు కాగలరని ఈ క్రింది వారిని కోరడమైనది

1. ప్రాజెక్ట్ అధికారి, ITDA.



## సాముదాయక అటవీ వనరుల ధృవీకరణ(జాయింట్ వెరిఫికేషన్) కొరకు అభ్యర్ధన/ధరఖాస్తు (రెండోసారి)

తేదీ

గౌరవ,
1. తహశీల్దార్ గారికి —-------------మండలం
2. ఫారెస్ట్ రేంజ్ అధికారి గారికి..

**విషయం:** షెడ్యూల్డ్ తెగల మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం, 2006 మరియు సవరించిన నూతన నిబందనలు - 2012 రూల్ 12 ప్రకారంగా సాముదాయక అటవీ వనరుల ధృవీకరణ (జాయింట్ వెరిఫికేషన్ కొరకు) కోసం తేదిన అటవీ హక్కుల కమిటి ద్వారా అభ్యర్ధన / ధరఖాస్తు చేసినా సంభందిత ద్రువీకరణకి హాజరు కాకపోవడం వలన 12 A (2) ప్రకారముగా రెండవసారి హాజరు కావాల్సిందిగా కోరుతూ అభ్యర్ధన / ధరఖాస్తు జారి చేయడమైనది.

గౌరవనీయులైన ఆర్యా !

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా సాముదాయక అటవీ వనరుల ధరఖాస్తులు దృవీకరణ (జాయింట్ వెరిఫికేషన్ కొరకు) రెండవ సారి అటవీ హక్కుల కమిటీ ద్వారా ............... తేదీని నిర్ణయించడమైనది. పైన తెలిపిన తేదీ నాడు అటవీశాఖ, రెవెన్యూ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖాధికారులు, అటవీ హక్కుల కమిటీతో పాటు క్లెయిమ్ ని ధృవీకరించగలరని కోరుచున్నాము.

ఇట్లు
అధ్యక్షులు - అటవీ హక్కుల కమిటీ

కార్యదర్శి- అటవీ హక్కుల కమిటీ

ఈ కార్యక్రమానికి హాజరు కాగలరని ఈ క్రింది వారిని కోరడమైనది
ప్రాజెక్ట్ అధికారి , ITDA.

## గ్రామ సభ ఏర్పాటు/నిర్వహణ కోసం సమాచార లేఖ

తేదీ ....................

ఇందు మూలముగా -------------------- మండల ---------------- గ్రామసభ సభ్యులకు తెలియజేయునది ఏమనగా తేదీ-------------- సమయంలో ------- గ్రామంలో, స్థలం ------------------ సాముదాయక అటవీ వనరుల హక్కుల కోసం దావా దరఖాస్తులను ఆమోదించడానికి మరియు అదే SDLC కు సమర్పించడానికి గ్రామసభ నిర్వహించబడుతుంది. --------------------- గ్రామసభ నుండి అందరు సభ్యులు ఈ సమావేశానికి హాజరుకావాలని, వారి అభిప్రాయాలను మరియు అభ్యంతరాలను(ఉంటే) వ్యక్తం చేయాలని మరియు దావాను ఆమోదించాలని కోరుతున్నాము.

ఇట్లు
సర్పంచ్ , గ్రామ పంచాయతీ

ఇట్లు
కార్యదర్శి, గ్రామ పంచాయతీ

జిరాక్స్ ప్రతిని క్రిందన పేర్కొన్న వారికి ఇవ్వడం జరిగింది:
1. వార్డు మెంబర్లు ---------------- గ్రామ సభ
2. అటవీ హక్కుల కమిటీ -------------------- గ్రామ సభ
3. ప్రాజెక్టు అధికారి , ITDA ........................................
4. అధ్యక్షుడు , SDLC................................................

# ప్రత్యేక గ్రామ సభ తీర్మానం

తేదీ

.................... మండల .................... గ్రామసభ ............. గ్రామ పంచాయతీ సర్పంచ్ యొక్క నేతృత్వంలో సాముదాయక అటవీ వనరుల హక్కులకు సంబంధించిన దావా దరఖాస్తులను ఆమోదించడానికి మరియు అదే SDLC కు సమర్పించడానికి నిర్వహించబడింది.

గ్రామ స్థాయిలో అటవీ హక్కుల కమిటీ దావా దరఖాస్తు గ్రామసభలో ప్రదర్శించబడింది. RoFR, 2006 (నియమం 4(2)) ప్రకారం, 2/3 మంది సభ్యులు గ్రామసభలో హాజరయ్యారు మరియు దీన్ని ఆమోదించారు. గ్రామ పెద్దల వాంగ్మూలం సాక్ష్యంగా నమోదు చేయబడ్డాయి.

RoFR 2006 లో పేర్కొన్నట్లు, సాంప్రదాయ పశువుల మేత స్థలాలు, వేర్లు, దుంపలు సేకరించే స్థలాలు, పశుగ్రాసం, అడవి పళ్ళు మరియు ఇతర అడవి ఉత్పత్తి (చట్టం 3), చేపలు పట్టే ప్రదేశాలు; నీటిపారుదల వ్యవస్థలు; నీటి వనరులు, మందు మొక్కలు సేకరించే భూభాగాలు, స్థానిక సమూహాలు కట్టిన నిర్మాణాల మిగిలిపోయిన భాగాలు, పవిత్ర వృక్షాలు, చెరువులు, స్మశాన వాటిక మొదలైన అటవీ వనరులను సంరక్షణ చేయాలని, అలాగే వనరులను పునరుద్ధరించడానికి, దీర్ఘకాలిక వినియోగం మరియు నిర్వహణ కోసం కమ్యూనిటీ నిర్ణయించబడింది మరియు తీర్మానం చేయడం జరిగింది. అటవీ ప్రాణులను, అటవీ ప్రాంతాన్ని కాపాడటానికి, ఆహార భద్రతను కల్పించే విధంగా కృషి చేయబడుతుంది.

ఆహార భద్రత మరియు జీవనోపాధులు ఉండేలా చూడడం తో పాటు, చట్టం 5 మరియు నియమం 4(1) ప్రకారం సాముదాయక అటవీ నిర్వహణ కమిటీ ఏర్పాటు చేయబడుతుంది మరియు కార్యాచరణను రూపొందించబడుతుంది.

............... తేదీన SDLC కు దావాలను సమర్పించేందుకు గ్రామసభ ఆమోదించింది.


**ఇట్లు**
గ్రామ సభ సభ్యులు

# విజ్ఞప్తి

అటవీ హక్కుల చట్టం, 2006 మరియు సవరణ-2012, చట్టం-12 A (1) ప్రకారం, ................ తేదీన ఉమ్మడి ధృవీకరణకు అటవీ హక్కుల కమిటీ ద్వారా విజ్ఞప్తి చేసినప్పటికీ, అటవీ, రెవెన్యూ మరియు గిరిజన సంక్షేమ శాఖల అధికారులు హాజరు కాలేదు. అందువల్ల (సవరణ 12 A (2) ప్రకారం) అటవీ హక్కుల కమిటీ ........... తేదీన రెండవ సారి నోటీసు ఇచ్చింది. అధికారులు రెండవ సారి కూడా హాజరు కాలేకపోయినందున, RoFR 2006 ప్రకారం, గ్రామసభ SDLC కు దావాలను సమర్పించేందుకు నిర్ణయించింది. (ఈ ఫార్మాట్ జాయింట్ వెరిఫికేషన్ జరగకపోతే ఉపయోగించాలి.)

**ఇట్లు**
గ్రామ సభ సభ్యులు

# సాముదాయక అటవీ హక్కుల పొందడంలో దశలు



# ధృవీకరణ దశలు - ప్రక్రియ

| డాక్యుమెంట్ క్ర.సంఖ్య | డాక్యుమెంట్ రకం | వెరిఫికేషన్ చేయవలసిన అంశాలు |
|---|---|---|
| **Stage-1** | | |
| డాక్యుమెంట్ -1 | ఫారం-బి అనుబం- ధములు | సాముదాయక హక్కుల కోసం క్లెయిమ్ (ధరఖాస్తు) అన్ని సెక్షన్ లలో వనరులు ఉంటే ఎన్ని ఎకరాలలో ఎంత విస్తీర్ణం. ఏ ఏ వనరులు ఎంత మోతాదులో ఏ ప్రాంతం లో సేకరిస్తున్నారు, ఉపయోగిస్తున్నారో కరెక్ట్ గా వ్రాశారో లేదో చెక్ చేయాలి |
| | | అడిగిన సమాచారం అంతా అన్ని ఫార్మాట్ లలో నింపాలి . కరెక్ట్ గా వ్రాశారో లేదో చెక్ చేయాలి |
| డాక్యుమెంట్ -2 | ఫారం-సి | 1. కంపార్ట్మెంట్ నెంబర్ వ్రాశారో లేదో చెక్ చేయాలి. కరెక్ట్ గా వ్రాశారో లేదో చెక్ చేయాలి |
| | | 2. హద్దులు తూర్పు , పడమర, ఉత్తరం, దక్షిణం హద్దులు నాలుగు వైపులా వ్రాశారా లేదా |
| | | 3. గ్రామంలోని కుటుంబ సభ్యుల జాబితా జత చేసారా లేదా (ఓటరు లిస్ట్ ) |
| డాక్యుమెంట్ -3 | గ్రామ మరియు అటవీ చరిత్ర | గ్రామ, అటవీ చరిత్ర మరియు వినియోగించే వనరులు గురించి సమాచారం వ్రాయాలి |
| డాక్యుమెంట్ -4 | రిసోర్స్ మ్యాపు (అటవీ వనరుల పటం) | అటవీ పరిధిలోని అన్ని వనరులు మరియు సరిహద్దులు బౌండరీ పాయింట్స్ (నీటి వనరులు చెరువులు, మందిరాలు, దేవతా స్థలాలు, సమాధులు, ఇంకా ఏమైనా గ్రామ పెద్దలు చెప్పిన స్థలాలు)సరిగా వ్రాశారా లేదా చూడాలి |
| డాక్యుమెంట్ -5 | మొదటి ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు కొరకు సమాచార లేఖ | 1. సమాచార లేఖ ఇచ్చిన నాటికి సమావేశం జరిగే నాటికి 10 నుంచి 15 రోజులు గ్యాపు వుందా లేదా పరిశీలించడం |
| | | 2. సమావేశం జరుగు స్తలం , సమయం, తేది వ్రాయబడిందా లేదా సరి చూసుకోవడం |
| | | 3. గ్రామసభ ఏర్పాటు కొరకు సమాచార లేఖ ఇస్తున్నట్లు సర్పంచ్. పంచాయతి కార్యదర్శి , గారి సంతకం ముద్ర వుందా లేదా పరిశీలించడం |
| డాక్యుమెంట్ -6 | మొదటి ప్రత్యేక గ్రామసభ సమావేశం | 1. సమాచార లేఖ ఇచ్చిన తేది ప్రకారం , గ్రామసభ నిర్వహించే తేది రెండు కరెక్ట్ గా ఉన్నాయా పరిశీలించడం. ప్రత్యేక గ్రామసభ తీర్మానం |
| | | 2. అటవీ హక్కుల కమిటీ సభ్యులు 10 నుండి 15 మంది వున్నారా లేదా(గ్రామ జనాభాను బట్టి) |
| | | 3. అటవీ హక్కుల కమిటీ సభ్యులలో 1/3 మంది మహిళలు వున్నారా లేదా పరిశీలించడం |
| | | 4. 2/3 వ వంతు సభ్యులు కోరం వోటరు లిస్టు ప్రకారం గ్రామసభ సమావేశానికి హాజరయ్యారా లేదా పరిశీలించడం |
| | | 5. గ్రామసభ తీర్మాణంలో కోరం ప్రకారం సంతకాల ఉన్నాయా లేదా పరిశీలించడం |
| | | 6. గ్రామసభ సర్పంచ్ . పంచాయతీ కార్యదర్శి ,గారి సంతకం ముద్ర వుందా లేదా పరిశీలించడం |

| | | |
|---|---|---|
| **Stage-2** | | |
| డాక్యుమెంట్ -7 | హక్కులకు సంబంధించిన సాక్ష్యా ధారాలు | 1. సామాజిక అటవీ వనరులను నిర్ధారిస్తూ గ్రామ పెద్దల ఈ వాంగ్మూలం వయసు నిర్ధారణ కొరకు ఆధార్ కార్డు లేదా ఓటరు గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ జత చేసారా లేదా పరిశీలించడం |
| | | 2.VSS /EDC-MOU, రాజ పత్రాలు మరియు ఏ ఇతర డాకుమెంట్లు ఏమైనా ఉన్నాయా |
| డాక్యుమెంట్ -8 | అటవీ హక్కుల కమిటీ క్లెయిమ్ ధరఖాస్తులు గ్రామ సభకు సమర్పించుట | 1. అటవీ హక్కుల కమిటీ ప్రెసిడెంట్ , కార్యదర్శి సంతకం ముద్రతో క్లైయిమ్ ధరఖాస్తులుతో పాటు అప్పగింత పత్రంతో పాటు అన్ని డాకుమెంట్స్ గ్రామసభకు సమర్పించుట,  అన్ని పత్రాలు జత చేసారా లేదా పరిశీలించడం |
| డాక్యుమెంట్ -9 | మొదటి జాయింట్ వెరిఫికేషన్ కొరకు అభ్యర్ధన లేఖలు 1. ఫారెస్ట్ రేంజ్ అధికారి 2 .తహసిల్దార్ | 1. అభ్యర్ధన లేఖ ఇచ్చిన తేదీ ప్రకారం క్లైయిమ్ ధరఖాస్తులు సమర్పించిన తేదీ తర్వాత డాక్యుమెంట్ -6 లో 1 ప్రకారం చూడాలి. |
| | | 2. అభ్యర్ధన లేఖ ఇచ్చిన రోజు నుండి జాయింట్ వెరిఫికేషన్ సమావేశం జరిగే నాటికి 10 నుంచి 15 రోజులు గ్యాపు వుందా లేదా పరిశీలించడం |
| | | 3. రెండు శాఖాధికారులకు అటవీశాఖ,  రెవెన్యూ శాఖాధికారులు లకు అభ్యర్ధన లేఖలు ఇవ్వడం |
| | | 4. రెండు శాఖాధికారులకు ఇచ్చిన అభ్యర్ధన లేఖ ముట్టినట్లుగా ముద్రతో సహా రసీదు పొందడం |
| డాక్యుమెంట్ -11 | జాయింట్ వెరిఫికేషన్ సమావేశం జరిగితే నివేదిక (రిపోర్టు) | 1 రెండు శాఖాధికారులకు అటవీశాఖ, రెవెన్యూ శాఖ.అటవీ హక్కుల కమిటీ సంతకం ముద్రతో నివేదిక (రిపోర్టు) పొందడం |
| డాక్యుమెంట్ -12 | మొదటి జాయింట్ వెరిఫికేషన్ సమావేశం జరగక పోతే | 1. మొదటి జాయింట్ వెరిఫికేషన్ సమావేశం తేది 5 రోజులు తర్వాత 2 వ సారి అభ్యర్ధన లేఖ ఇవ్వడం |
| | | 2.అభ్యర్ధన లేఖ ఇచ్చిన రోజు నుండి జాయింట్ వెరిఫికేషన్ సమావేశం జరిగే నాటికి 10 నుంచి 15 రోజులు గ్యాపు వుందా లేదా పరిశీలించడం |
| | | 3. రెండు శాఖాదికారులకు అటవీశాఖ,  రెవెన్యూ  శాఖాధికారులు లకు అభ్యర్ధన లేఖలు ఇవ్వడం |
| | | 4. రెండు శాఖాదికారులకు ఇచ్చిన అభ్యర్ధన లేఖ ముట్టినట్లుగా ముద్రతో సహా రసీదు పొందడం |
| డాక్యుమెంట్ -13 | 2వ జాయింట్ వెరిఫికేషన్ సమావేశం జరిగితే నివేదిక (రిపోర్టు) | 1 రెండు రకాల శాఖాదికారులు అటవీశాఖ, రెవిన్యూశాఖ. అటవీ హక్కుల కమిటీ సంతకం ముద్రతో నివేదిక (రిపోర్టు) పొందడం |
| **Stage-3** | | |
| డాక్యుమెంట్ -14 | రెండవ ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు కొరకు సమాచార లేఖ | 1. సమాచార లేఖ ఇచ్చిన రోజు నుండి సమావేశం జరిగే నాటికి 10 నుంచి 15 రోజులు గ్యాపు వుందా లేదా పరిశీలించడం |
| | | 2. సమావేశం జరుగు స్థలం ,సమయం, తేది వ్రాయబడిందా లేదా సరి చూసుకోవడం |
| | | 3. గ్రామసభ ఏర్పాటు కొరకు సమాచార లేఖ ఇస్తున్నట్లు సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి, గారి సంతకం ముద్ర వుందా లేదా పరిశీలించడం |

| | | |
|---|---|---|
| డాక్యుమెంట్ -15 | రెండవ ప్రత్యేక గ్రామసభ సమావేశం | 1. సమాచార లేఖ ఇచ్చిన తేదీ ప్రకారం , గ్రామసభ నిర్వహించే తేదీ రెండు కరెక్ట్ గా ఉన్నాయా పరిశీలించడం |
| | | 2. సభ్యులు కోరం 2/3 వ వంతు వోటరు లిస్టు ప్రకారం గ్రామసభ సమావేశానికి హాజరయ్యారా లేదా పరిశీలించడం |
| | | 3. గ్రామసభ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గారి సంతకం ముద్ర వుందా లేదా పరిశీలించడం |
| | | 4. గ్రామసభ తీర్మాణంలో కోరం ప్రకారం సంతకాలు ఉన్నాయా లేదా పరిశీలించడం |
| డాక్యుమెంట్ -16 | క్లెయిమ్ డాకుమెంట్స్ సమర్పించుట మరియు రసీదు పొందుట | సబ్-కలెక్టర్ / రెవెన్యూ డివిజనల్ అధికారి, చైర్మన్ SDLC గారికి డాక్యుమెంట్లు ముట్టినట్లుగా కార్యాలయం ముద్రతో సహా రసీదు పొందడం |
| డాక్యుమెంట్ -17 | GPS మ్యాపు తీయుట | అటవీ వనరుల మ్యాపు ఆధారంగా GPS మ్యాపు తీయుట |

# ముఖ్యమైన సూచనలు

1. వర్గీకరించబడని అడవులు, గుర్తించబడిన అడవులు, రక్షిత ప్రాంతాలు, రిజర్వ్ అడవులు, వన్యప్రాణుల అభయారణ్యాలు, జాతీయ పార్కులు మొదలగు అడవులలో కూడా అటవీ హక్కులను గుర్తించవలెను.

2. 1/70 భూ బదలాయింపు నిబంధనల ప్రకారం గిరిజనేతరులకు షెడ్యూల్/ఏజెన్సీ ప్రాంతాల్లో భూమి పొందే హక్కు లేదు. అదే విధంగా, అటవీ హక్కు చట్టం కూడా గిరిజనేతరులకు వ్యకితగత పట్టా పొందే హక్కు లేదు.

3. జాతీయ పార్కులలో కానీ, అభయారణ్యాలలో కానీ, వన్య ప్రాణుల సంరక్షణ కారణంగా ఈ చట్టంలో పొందుపరిచిన అటవీ హక్కులను ఉల్లంఘించడానికి వీలు లేదు. కేవలం మానవ మరియు వన్యప్రాణులకి మధ్య సహ జీవనం సాధ్యం కాదని నిరూపన జరిగిన తర్వాతనే ఇటువంటి చర్యలకు తావు ఉంటుంది. అయినప్పటికీ, ప్రతిపాదించిన పునరావాసానికి ఎలాంటి ఒత్తిడి లేకుండా వాస్తవాలు తెలుసుకున్న తర్వాత గ్రామ సభకు నిరాకరించే లేదా అంగీకరించే హక్కు కలదు.

4. ఏదైనా అడవికి సంబంధం లేని కార్యక్రమాలు (ఉదాహరణకు ప్రాజెక్ట్ కట్టడం లాంటిది) చేపట్టడానికి గ్రామ సభ యొక్క రాత పూర్వక అంగీకారం తీసుకోవాలి.

5. పునరావాస వివరాలు (ప్యాకేజ్) ముందస్తుగా తెలపాలి. ప్యాకేజీలో ప్రతిపాదించినటువంటి వసతులు, పునరావాస స్థలంలో భూ పంపిణీ మరియు సురక్షితమైన జీవనోపాధి కల్పించేంత వరకు ప్రజలను నివాస స్థలం నుండి తొలగించరాదు.

6. ప్రాథమికంగా అటవీ హక్కుల చట్టం మరియు పీసా (PESA) చట్టంలో ఉన్న హక్కులను అమలు పరచకుండా, మరి ఏ చట్టం కూడా అమలు పరచరాదు.

7. అటవీ గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా మార్చాలి.



# అటవీ హక్కుల చట్టం (2006) - కొన్ని ప్రశ్నలు, వాటి వివరణలు

### 1. అటవీ హక్కులు పొందడానికి ఎవరు అర్హులు?

ఈ చట్టంలో గిరిజనులను మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులను కూడా గుర్తించారు కానీ అర్హులుగా గుర్తించడం లో కొన్ని నియమాలు పొందుపరిచారు. గిరిజనులు అయితే 13 డిసెంబర్ 2005 కన్నా మునుపు ఆ అడవిలో నివాసం అయి ఉండాలి. ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు అయితే 13 డిసెంబర్ 2005 రోజుకు ముందు 3 తరాలు (ఒక తరం 25 అనుకుంటే 75 సంవత్సరాలు) నివసించి ఉండాలి.

### 2. ఈ చట్టం ఎలాంటి హక్కులను గుర్తిస్తుంది?

ఈ చట్టం వ్యక్తిగత అటవీ హక్కులు, సాముదాయక అటవీ హక్కులు, మరియు హాబిటాట్ హక్కులను గుర్తిస్తుంది.

a. వ్యక్తిగత హక్కులు: గిరిజనులు లేదా ఇతర సాంప్రదాయ అటవీ నివాసులు తమ సాగులో ఉన్న భూమిపై మరియు నివాస స్థలాలపై హక్కు పొందడం.

b. సాముదాయక హక్కులు: అటవీ ఉత్పత్తులు సేకరించే హక్కు, నీటి వనరులలో చేపలు పట్టే హక్కు, పశు మేత ప్రదేశాల పై హక్కులు మొదలైనవి.

c. హాబిటాట్ హక్కులు (Habitat rights): PVTGs కోసం ఉన్న ప్రత్యేక హక్కులు. వారి సాంప్రదాయ నివాస ప్రదేశాలు లేదా హాబిటాట్ ని పరిరక్షించడంలో వారికి సహాయపడేందుకు కల్పించబడింది.



### 3. అటవీ హక్కుల చట్టం (RoFR) అమలు కొరకు గ్రామ పంచాయతీ స్థాయిలో గ్రామ సభలను నిర్వహించవచ్చా?

లేదు, గ్రామసభలు గ్రామ పంచాయతీ స్థాయిలో RoFR కోసం నిర్వహించకూడదు. ఒక గ్రామ పంచాయతీ లో సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ రెవెన్యూ గ్రామాలు ఉంటాయి. చట్టం ప్రకారం, గ్రామ సభ గ్రామ స్థాయిలో/నివాస స్థాయిలో నిర్వహించబడాలి.

### 4. గ్రామ సభ సమావేశాలు PESA కింద రాని ప్రాంతాల్లో నివాస స్థాయిలో నిర్వహించవచ్చా?

అవును, గ్రామ సభ నివాస స్థాయిలో PESA కింద రాని ప్రాంతాల్లో నిర్వహించవచ్చు. RoFR కింద "గ్రామ సభ" మరియు "గ్రామం" అనే పదాలను చట్టం యొక్క సెక్షన్ 2(g) మరియు 2(p) లో నిర్వచించబడినది, ఎక్కడైనా అటవీ నివాస స్థలం, అటవీ గ్రామం, పూర్వపు నివాసం మరియు సర్వే చేయబడని గ్రామాలను కూడా గ్రామంగా పరిగణించవచ్చు. ప్రకటించని గ్రామాలు లేదా నమోదు కాని గ్రామాలు కూడా ఈ చట్టం ప్రకారం గ్రామాలుగా గుర్తించబడతాయి.

### అటవీ హక్కుల కమిటీ:

గ్రామ సభ 10-15 మందితో కూడిన అటవీ హక్కుల కమిటీ ఏర్పాటు చేస్తుంది. ఈ కమిటీలో 33% మహిళలు ఉండాలి. 66% (ప్రతీ ముగ్గురిలో ఇద్దరు) కన్నా తక్కువ కాకుండా గిరిజనులు ఉండేలా అటవీ హక్కుల కమిటీని ఎన్నుకోవాలి. ఈ కమిటీలో ఒక అధ్యక్షులు(Chairperson) మరియు కార్యదర్శి(Secretary) ఉంటారు.

### FRC యొక్క పాత్ర:

» దావా పత్రాలను తయారు చేయడం
» ఉమ్మడి ధృవీకరణలో పాల్గొనడం
» దావా పత్రాలను ధృవీకరించి గ్రామ సభకు ఇవ్వడం

### 5. సాముదాయక హక్కుల కొరకు అవసరమైన సాక్ష్యాధారాలు ఏమిటి?

సవరణ 12 A (11) ప్రకారం, SDLC / DLC ఏదైనా ఒక నిర్దిష్ట సాక్ష్యం ఉండాలి అని నిబంధనని తొలగించింది. నిబంధన 13 ప్రకారం భౌతిక మరియు మౌఖిక సాక్ష్యాలు కూడా ఆమోదించబడుతాయి. అటవీ కార్యప్రణాళికలు, గెజిట్లు, అటవీ సెటిల్మెంట్ నివేదికలు, ప్రభుత్వ రికార్డులలో లేదా రిజర్వ్

అడవిని రక్షిత అడవిగా లేదా అటవీ ప్రాంత గుర్తింపు నివేదికలే కాకుండా ఈ క్రింది ఆధారాలు కూడా వర్తిస్తాయి;

» సాంప్రదాయ వ్యవసాయానికి సంబంధించిన పూర్వ లేదా ప్రస్తుత పద్ధతులు, పశు మేత ప్రదేశాలు, నివాస స్థలాలు కూడా "సాముదాయక అటవీ వనరుల" కి సాక్ష్యంగా చేర్చారు.

**దావాలు వేయు విధానం:** గ్రామ సభ దావాలు ఇవ్వాలని పిలుపునిస్తుంది మరియు అటవీ హక్కుల కమిటీకి కనీసం రెండు ఆధారాలతో దావాలను స్వీకరించే అధికారాన్ని ఇస్తుంది.

**ఆధారాల జాబితా:**

» ప్రభుత్వ పత్రాలు : ఓటు కార్డు, రేషన్ కార్డు మొదలైనవి
» పరిశోధన అధ్యయనాలు, డాక్యుమెంట్లు
» సాంప్రదాయ నిర్మాణాలు: బావులు, స్మశాన వాటికలు
» గ్రామ పెద్దల వ్రాత పూర్వక వాంగ్మూలం.
» నిస్తార్ వంటి సామాజిక హక్కులు.

**ధృవీకరణ విధానం:** అటవీ హక్కుల కమిటీ (FRC) నుండి సమాచారాన్ని అందుకున్న తరువాత, అటవీ మరియు రెవెన్యూ శాఖ అధికారులు దావాల ధృవీకరణ కోసం ఆధారాలను పరిశీలించేటప్పుడు హాజరు కావాలి. అంతే కాకుండా తమ సంతకం (హోదా, తేదీ, ఇంకా ఏమైనా వ్యాఖ్యలు) చేయాలి. మండల స్థాయి అధికారులు తెలిపిన సమయంలో హాజరు కాకపోతే, వారికి రెండవ సారి ఆహ్వానం పంపబడుతుంది. అధికారులు రెండవ సారి కూడా ఉమ్మడి ధృవీకరణకు హాజరు కాకపోతే, ధృవీకరణ మీద గ్రామసభదే తుది నిర్ణయం అవుతుంది.



**6. RoFR హక్కుదారులు అటవీ భూమి మరియు సాముదాయక అటవీ వనరుల అభివృద్ధి కోసం ఎలాంటి మద్దతు పొందవచ్చు?**

అటవీ హక్కులు కలిగిన వారికి మద్దతుగా గిరిజన, సాంఘిక సంక్షేమ, పర్యావరణ, అటవీ, రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలు భూ అభివృద్ధి, ఉత్పాదకత కార్యక్రమాలు, ప్రాథమిక సౌకర్యాలు మరియు ఇతర ఉపాధి చర్యలు కల్పించాలని నిబంధనలు వచ్చాయి.

**7. ఉమ్మడి అటవీ నిర్వహణ(JFM & VSS) ప్రాంతాలను సాముదాయక అటవీ వనరుల పట్టాలుగా మార్చవచ్చా?**

RoFR చట్టం వచ్చిన తర్వాత JFM/VSS వర్తించవు. సాముదాయక అటవీ వనరుల పట్టా గ్రామ సభ పేరు మీద జారీ చేయబడుతుంది కానీ VSS కి కాదు. ఒకవేళ VSS పేరు మీద అటవీ వనరులకు పట్టా ఇచ్చినట్టయితే, దానిని రద్దు పరచాలి. దీని కోసం,. ఉమ్మడి అటవీ వనరుల పరిధి సాముదాయక అటవీ వనరుల పరిధితో సరి సమానం అయినప్పటికీ, గ్రామ సభ తిరిగి, SDLC/DLC లో RoFR చట్టం ప్రకారం దావా చేసుకోవాలి.

**8. అటవీ హక్కు చట్టం (RoFR) జాతీయ పార్కులలో మరియు అభయారణ్యాలలో వర్తిస్తుందా? ఇది మిగిలిపోయిన అడవిని మరియు వన్య ప్రాణులని మరింత ప్రమాదంలో పెడుతుంది కదా ?**

RoFR జాతీయ పార్కులలో మరియు అభయారణ్యాలలో వర్తిస్తుంది. RoFR కేవలం అర్హులైన వ్యక్తులకు ఇప్పటికే వారికి ఉన్న హక్కులను గుర్తిస్తోంది కానీ కొత్త హక్కులేమి కల్పించడం లేదు. CFR యొక్క ఉద్దేశ్యం ఉమ్మడిగా అడవులను అభివృద్ధి చేయడం కోసమే కానీ అడవిని నరకడం లాంటి కార్యక్రమాలను అనుమతించదు.

**9. RoFR యొక్క సెక్షన్ 3(1)(c) షెడ్యూల్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై (MFP) యాజమాన్య హక్కులను గుర్తిస్తుంది. రాష్ట్ర అటవీ చట్టంలో జాతీయీకరించబడిన అటవీ ఉత్పత్తులైన తునికి ఆకులు, వెదురు బొంగు చెట్లు వంటి వాటిపై యాజమాన్య హక్కులు RoFR ద్వారా కేటాయించబడతాయా ?**

అవును. షెడ్యూల్ తెగలు మరియు ఇతర సాంప్రదాయ అటవీ నివాసులకు చిన్న తరహా అటవీ ఉత్పత్తులపై (MFP) యాజమాన్య హక్కులు ఉన్నాయి. ఇందులో తునికి ఆకులు, వెదురు బొంగు

చెట్లు కూడా ఉన్నాయి. RoFR యొక్క సెక్షన్ 2(i) "చిన్న తరహా అటవీ ఉత్పత్తి" అనే పదాన్ని స్పష్టంగా నిర్వచించింది, ఇందులో తునికి ఆకులు, వెదురు చెట్లు ఉన్నాయి.



## 10. గ్రామసభలు MFP రవాణా కోసం అనుమతులు ఇస్తాయా? ఇప్పటికే ఉన్న Transit పరిమితులకు ఏమి జరుగుతుంది?

అవును, RoFR కింద గుర్తించబడిన చిన్న తరహా అటవీ ఉత్పత్తుల (MFP) రవాణా కొరకు అనుమతులను ఇవ్వడానికి గ్రామ సభకు అధికారముంది.

చట్టం 4(1) (e) ప్రకారం చిన్న తరహా అటవీ ఉత్పత్తుల రవాణా కొరకు అనుమతులను గ్రామ సభ ఒక కమిటీ ద్వారా జారీ చేయవచ్చు. ఈ కమిటీ ట్రాన్సిట్ పర్మిట్ (Transit Permit) జారీకి సంబంధించిన అన్ని నిర్ణయాలను ఆమోదించాలి.

కాబట్టి, ప్రభుత్వాలు RoFR కింద హక్కుల కలిగిన వారికి, చిన్న తరహా అటవీ ఉత్పత్తుల రవాణకు సంబంధించి ప్రస్తుత రవాణా అనుమతులను RoFR యొక్క నిబంధనలకు అనుగుణంగా సవరించాలి.

## 11. RoFR కింద PVTGs యొక్క నివాస హక్కులు రెవెన్యూ భూములను కూడా కలిగి ఉంటాయా?

సాధారణంగా లేదు. కానీ, అటువంటి రెవెన్యూ భూములపై నమోదైన అటవీ ప్రాంతాలు లేదా చట్టం కింద అటవీ భూమి నిర్వచనంలో వచ్చే అటవీ ప్రాంతాలు ఉంటే వారికి ఆ భూమిపై హక్కు ఉంటుంది. ఇంకా, ఒక PVTGs యొక్క నివాస ప్రాంతం (లేదా దాని భాగం) అటవీ భూమి నిర్వచనంలో రాకపోతే, అటువంటి హాబీటాట్ హక్కులను RoFR కింద గుర్తించలేరు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం కావాలనుకుంటే, PVTGs యొక్క నివాస హక్కులను రక్షించేందుకు సంబంధిత రాష్ట్రం యొక్క రెవెన్యూ చట్టాల కింద గుర్తించవచ్చు.

## 12. డిసెంబర్ 2005 కంటే మూడు తరాల కాలం (75 సంవత్సరాలు) అటవీ భూమిలో నివసించని OTFDs కు RoFR కింద అటవీ హక్కుల గుర్తింపుకు అర్హత ఉంటుందా?

లేదు. కానీ, సెక్షన్ 4(3) ప్రకారం OTFD గా అర్హత పొందేందుకు మరియు RoFR కింద హక్కుల గుర్తింపుకు అర్హత పొందేందుకు మూడు అర్హతలు ఉండాలి. అవి

» 2005 డిసెంబర్ 13 కి ముందు మూడు తరాల కాలం (75 సంవత్సరాలు) అటవీ భూమిలో ప్రధానంగా నివసించడం
» జీవనోపాధి కోసం అటవీ లేదా అటవీ భూమిపై ఆధారపడడం.
» 2005 డిసెంబర్ 13 కి ముందు అటవీ భూమి లో సాగు చేయడం.

## 13. PVTG ఒకటి కంటే ఎక్కువ గ్రామసభలలో హబిటాట్ హక్కులు కోసం దావా కోరినప్పుడు, ఎలా అటవీ హక్కులని గుర్తిస్తారు?

చట్టం లోని సెక్షన్ 2(h) లో హబిటాట్ నిర్వచనం మరియు దానికి సంబంధించి హక్కు స్పష్టంగా పేర్కొనబడింది. ఇది చట్టం యొక్క సెక్షన్ 3 (1) (e) లో ఉంది. నియమం 12(1)(d) ప్రకారం అటవీ హక్కుల కమిటీలకు PVTGs నుండి వచ్చిన దావాలను పరిశీలించేటప్పుడు ఆయా సమూహాలు లేదా వారి ప్రతినిధులు హాజరు కావాలి.

PVTGs యొక్క నివాసం, ఉపాధి, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక మరియు ఇతర అవసరాల కోసం ఉపయోగించే సాంప్రదాయ భూములపై హక్కులు గుర్తించాలి. కొన్ని సందర్భాల్లో, PVTGs సమూహాలు ఇతర సమూహాలతో అటవీ మరియు ఇతర హక్కులను పంచుకోవచ్చు.

నిబంధన 8 కూడా PVTGs హక్కులను చట్టం యొక్క లక్ష్యాలను పరిగణలోకి తీసుకుని పరిష్కరించాల్సిన బాధ్యతను జిల్లా స్థాయి కమిటీకి (DLC) అప్పగిస్తుంది.

అదనంగా, 2012 సెప్టెంబర్ 6 న గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా ప్రకటించిన సవరణ నియమాలలో, PVTGs కు హబిటాట్ హక్కులను అందించడానికి, DLC సంబంధిత సమూహాల

సాంప్రదాయ సంస్థలతో సంప్రదించి, అవసరమైన చోట వారి నివాస హక్కుల కోసం సంబంధిత గ్రామ సభల ముందు దావాని నమోదు చేయబడేలా చూడాలి.

### 14. అటవీ హక్కుల గుర్తింపు కోసం చేసే దరఖాస్తులకు గడువు(ఆఖరి తేదీ) ఉందా?

RoFR 2006, అటవీ హక్కుల గుర్తింపు కోసం చేసే దరఖాస్తులకు ఆఖరి తేదీ లేదు. కానీ గ్రామసభకు దరఖాస్తుల కోసం గడువు తెలియజేసే అధికారం ఉంది.

గడువు పెంపు: అవసరమైతే, గ్రామ సభకు గడువు పెంచే అధికారం కూడా ఉంది, తద్వారా దరఖాస్తు చేసుకోదలచిన వారికి ఎక్కువ సమయం లభిస్తుంది.

### 15. అటవీ హక్కుల చట్టం (RoFR) అమలులో ఎందుకు కట్-ఆఫ్ తేదీలు ఉండవు? దావాలు పరిష్కరించడాన్ని ముగించడానికి కట్-ఆఫ్ తేదీ ఎందుకు నిర్ణయించబడలేదు?

**అటవీ హక్కుల చట్టం (RoFR)** ప్రధాన ఉద్దేశ్యం దేశంలోని అత్యంత వెనుకబడిన మరియు అట్టడుగు వర్గాల హక్కులను గుర్తించడం. ఈ సమూహాలకు సాధారణంగా ఈ చట్టం గురించి తెలుసుకోవడానికి చాలా సమయం పడుతుంది. కట్-ఆఫ్ తేదీని విధించడం వలన, వారి హక్కుల గురించి ప్రభుత్వ యంత్రాంగం వారికి సమయానుసారం సమాచారం ఇవ్వడంలో జాప్యం జరిగినట్లయితే (ఏ కారణాల చేతనైనా) వారికి నష్టం కలగవచ్చు.

కొన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఇంకా RoFR అమలు చేసే ప్రారంభ దశలోనే ఉన్నాయి. ఇంకా చాలా పని చేయాల్సి ఉంది. గ్రామసభ ఈ చట్టాన్ని పూర్తిగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కాబట్టి, కట్-ఆఫ్ తేదీని నిర్ణయించేది గ్రామసభ మాత్రమే.

అంతేకాక, కట్-ఆఫ్ తేదీలు సాధారణంగా కొత్త ఆక్రమణలను చట్టబద్ధం చేసే పథకాల విషయంలో వర్తిస్తాయి. కానీ, RoFR కొత్త ఆక్రమణలను చట్టబద్ధం చేయడానికి సంబంధించిన చట్టం కాదు. ఇది 13 డిసెంబర్ 2005 నాటికి ఉన్న వాస్తవ అటవీ హక్కుల పరిష్కారం కోసం రూపొందించబడిన చట్టం. కాబట్టి, కట్-ఆఫ్ తేదీ అవసరం లేదు. కొత్తగా ఏర్పడే ఆక్రమణలు అయితే, వాటిని **భారత అటవీ చట్టం, 1927** లేదా ఇతర రాష్ట్ర చట్టాల ప్రకారం పరిశీలిస్తారు.

### 16. వ్యక్తిగత అటవీ హక్కుల కోసం దావా (క్లెయిమ్) చేసిన తర్వాత, దావా స్థితిని ఎలా తెలుసుకోవాలి ?

వ్యక్తిగత అటవీ హక్కుల కోసం దావా (క్లెయిమ్) చేసిన తర్వాత, దావా స్థితిని తెలుసుకోవడానికి కింది అధికారిక వ్యవస్థలను సంప్రదించవచ్చు:

#### SDLC (ఉప డివిజన్ స్థాయి కమిటీ):

మీ దావా SDLC కి పంపిన తర్వాత, వారు దాని పరిశీలన చేయడం ప్రారంభిస్తారు. మీరు SDLC కార్యాలయం లోని అధికారులను సంప్రదించి మీ దావా స్థితి గురించి తెలుసుకోవచ్చు.

#### DLC (జిల్లా స్థాయి కమిటీ):

SDLC ద్వారా ఆమోదించబడిన లేదా తిరస్కరించబడిన దావాలు DLC కి పంపబడతాయి. మీరు DLC అధికారులను సంప్రదించి మరింత సమాచారం పొందవచ్చు.

### 17. గ్రామసభ నిర్ణయం తిరస్కరించబడిన లేదా ఆమోదించబడిన హక్కుల పత్రాలు పున:సమీక్షించవచ్చా?

గ్రామసభ మరియు ఉప డివిజన్ స్థాయి కమిటీ (SDLC) నిర్ణయాలను అప్పీల్ చేసే అవకాశం ఉంది. SDLC లేదా జిల్లా స్థాయి కమిటీ (DLC) గ్రామసభ నిర్ణయం సరి కాదని లేదా అదనపు పరిశీలన అవసరమని గుర్తిస్తే, వారు పత్రాలను మార్పు చేయకుండా లేదా తిరస్కరించకుండా గ్రామ సభకు తిరిగి పరిశీలన కోసం పంపించాలి (12 A (6)). SDLC లేదా DLC గ్రామ సభ నిర్ణయాన్ని తిరస్కరించేటప్పుడు లేదా మార్పు చేసేటప్పుడు, **వారు దీని కోసం సరైన వివరాలతో కారణాలను ఇవ్వాలి (12A(10)).**



దీనితో పాటుగా, గ్రామ సభ, SDLC మరియు DLC నిరాకరించిన పత్రాలు సాక్ష్యం తక్కువగా ఉన్నప్పుడు పునరాలోచన చేయవచ్చు. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఆధారాలు తక్కువగా ఉండటం లేదా అసంపూర్ణ ఆధారాల కారణంగా పత్రాలను తిరస్కరించడం జరుగుతుంది. దీనికి పరిష్కారంగా,

గిరిజన మంత్రిత్వ శాఖ 27.07.2015 న ఒక సర్క్యులర్ జారీ చేసింది (F. No. 23011/18/2015-RoFR). SDLCలు గ్రామసభకు అడవులు, రెవెన్యూ మరియు భౌగోళిక-సూచిక ద్వారా చేసిన మ్యాపులను అందించేందుకు సహాయం చేయాలని కోరింది. FR రూల్స్ యొక్క 6(b) కూడా ఇదే చేయాలని సూచిస్తుంది. దీనిని ఆధారంగా తీసుకొని, తక్కువ సాక్ష్యం లేదా అదనపు సాక్ష్యం అవసరమైన పత్రాలను తిరస్కరించిన పత్రాలు పున:సమీక్ష చేయాలని సూచించింది.

### 18. డిస్ట్రిక్ట్ కలెక్టర్ తన హోదాలో, టైటిల్ డీడ్స్ పై సంతకము చేసే అధికారం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO) కి ఇవ్వవచ్చా ?

లేదు. **RoFR నిబంధనలు** అనుబంధం II & III ప్రకారం, అటవీ భూమి మరియు సాముదాయక అటవీ హక్కుల టైటిల్స్ పై డిస్ట్రిక్ట్ కలెక్టర్/డిప్యూటీ కమిషనర్ సంతకం చేయాలి. ఈ అధికారం **FR నిబంధనలు 8(h)** కింద **DLC** విధులను నిర్వహించడం కోసం ఉంటుంది. కాబట్టి, ఈ అధికారాన్ని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO) లేదా ఇతర అధికారులకు ఇవ్వడం సాధ్యం కాదు.

### 19. రిజర్వు అటవీ ప్రాంతంలో, RoFR హక్కు అమలు చేయడానికి వీలు ఉందా?

అవును, RoFR 2006 చట్టం ప్రకారం, రిజర్వు అటవీ ప్రాంతాల్లో కూడా అటవీ హక్కులు అమలు చేయడానికి అవకాశం ఉంది. అటువంటి రిజర్వు అటవీ ప్రాంతాలలో నివసించే అటవీ గిరిజనులు, PVTGs, అటవీ హక్కులను పొందవచ్చు. అయితే, అటువంటి ప్రాంతాలలో పర్యావరణ పరిరక్షణ నిబంధనలకు అనుగుణంగా హక్కులను పరిగణించవలసి ఉంటుంది.

### 20. షెడ్యూల్ ప్రాంతాలలో మరియు షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించని ప్రాంతం లో గ్రామ సభలను ఏర్పాటు చేసేందుకు మరియు వారి సమావేశాలను నిర్వహించేందుకు వేరు వేరుగా అవసరాలు ఉన్నాయా?

గ్రామ సభ అంటే రెవెన్యూ గ్రామంతో పాటు "గ్రామం" అనే పదాలను RoFR చట్టం యొక్క సెక్షన్ 2(g) మరియు 2(p) లో నిర్వచించబడింది. దీని ప్రకారం, అటవీ నివాస స్థలం, అటవీ గ్రామం, పూర్వపు నివాసం మరియు సర్వే చేయబడని గ్రామాలను కూడా గ్రామంగా పరిగణించవచ్చు. గ్రామంగా ప్రకటించబడకపోయినా లేదా నమోదు కాకపోయినా, ఈ చట్టం కోసం గ్రామంగా గుర్తించబడుతుంది.

**RoFR నిబంధనలు** (2012 సెప్టెంబర్ 6న సవరించబడిన) ప్రకారం **ఐదవ షెడ్యూల్** ప్రాంతాలలో ఉన్న గ్రామాలకు పేసా (PESA) చట్టం వర్తించదు మరియు గ్రామ/హాబీటాట్ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించాలి. అందువల్ల, **షెడ్యూల్ ప్రాంతాలలో, షెడ్యూల్ కాని ప్రాంతాలలో** గ్రామ సభలను ఏర్పాటు చేసేందుకు మరియు సమావేశాలను నిర్వహించే ప్రక్రియకు తేడా లేదు.

### 21. గ్రామసభల సమావేశాలను పంచాయతీ ఏర్పాటు చేసిన తర్వాత ఎవరు అధ్యక్షత వహించాలి? RoFR కింద పంచాయతీ కార్యదర్శులు అన్ని గ్రామ సభ సమావేశాలకు హాజరయ్యే అవసరం ఉందా?

అటవీ హక్కుల నిబంధనల ప్రకారం, పంచాయతీ అటవీ హక్కుల కమిటీ (FRC)ను ఏర్పాటు చేయడం మరియు ఇతర ప్రారంభ నిర్ణయాల కోసం గ్రామ సభ యొక్క మొదటి సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఈ దశలో ఒక ముఖ్యమైన నిర్ణయం FRC యొక్క అధ్యక్షుడు మరియు కార్యదర్శిని గుర్తించడం (Rule 3(2) of FR Rules).

ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి హాజరు కావాలి. ఆ తర్వాత, అటవీ హక్కుల కమిటీ మరియు గ్రామ సభ తమ పనిని స్వతంత్రంగా కొనసాగించవచ్చు. ప్రతి సమావేశానికి పంచాయతీ కార్యదర్శి హాజరు కానవసరం లేదు.

### 22. RoFR కోసం గ్రామ పంచాయతీ స్థాయిలో గ్రామ సభలు ఏర్పాటు చేయవచ్చా?

RoFR కోసం గ్రామ పంచాయతీ స్థాయిలో గ్రామసభలను ఏర్పాటు చేయడం కుదరదు. ఒక గ్రామ పంచాయతీలో సాధారణంగా ఒకటి కంటే ఎక్కువ రెవెన్యూ గ్రామాలు ఉంటాయి. RoFR ప్రకారం, గ్రామసభలు గ్రామం/నివాస స్థాయిలో నిర్వహించాలి. గ్రామ సభ RoFR లో కీలక పాత్ర పోషిస్తుంది, అక్కడ ప్రజలు ఒకరినొకరు తెలిసి ఉంటారు. అందువల్ల గ్రామసభలు నివాసాలు మరియు గ్రామాల స్థాయిలో నిర్వహించాలి.

### 23. ఒకే అటవీ ప్రాంతంలో 4-5 గ్రామాలు అటవీ ఉత్పత్తి ని సేకరిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో, సాముదాయక అటవీ హక్కు (CFR) ఎవరికి చెందాలి అని ఎలా నిర్ణయించవచ్చు?

అటవీ హక్కుల విషయంలో గ్రామసభల మధ్య వివాదాలు వచ్చినప్పుడు, ఏదైనా ఒక గ్రామసభ SDLC కి ఈ వివాదాన్ని పరిష్కరించమని దరఖాస్తు చేసుకోవాలి లేదా SDLC ఆ గ్రామ సభలన్నిటికీ ఒక ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేస్తుంది. SDLC, ఆ గ్రామసభలే ఈ అటవీ భూమిని/వనరులని ఎలా పంచుకోవాలో మాట్లాడుకొని నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించాలి. ఒకవేళ, వారు 30 రోజుల్లో ఒక నిర్ణయానికి రానియెడల, SDLC అన్ని వైపులా వాదనలు విని ఒక నిర్ణయం తీసుకుంటుంది. (నిబంధనలు 14 (7)).

## 24. హక్కుల రికార్డులు ఎక్కడ నిర్వహించబడతాయి? రెవెన్యూ రికార్డుల్లోనా లేదా అటవీ రికార్డుల్లోనా?

2012 లో జరిగిన సవరణ నిబంధనలు, 6.9.2012 న ప్రకటించబడిన రూల్ 12 A ప్రకారం, హక్కుల గుర్తింపు ప్రక్రియ పూర్తి ఐన తర్వాత రెవెన్యూ మరియు అటవీ శాఖలు ఆ అటవీ భూమి యొక్క తుది మ్యాప్‌ను తయారుచేస్తాయి. సంబంధిత అధికారులు ఈ హక్కులను రెవెన్యూ మరియు అటవీ రికార్డులలో నమోదు చేస్తారు (ప్రభుత్వ నిర్దిష్ట కాలపరిమితి లేదా మూడు నెలల కాలంలో, ఏది తొందరగా వస్తే ఆ తేదీ లోపు).

అటవీ భూమి రెవెన్యూ శాఖ అధికారి నియంత్రణలో ఉంటే, రెవెన్యూ శాఖ హక్కుల రికార్డును నిర్వహించాలి. అటవీ భూమి అటవీ శాఖ అధికారి నియంత్రణలో ఉంటే, అటవీ శాఖ హక్కుల రికార్డులను నిర్వహించాలి. వ్యక్తిగత భూమి హక్కుల పత్రాలను కూడా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలి. సంబంధిత రాష్ట్ర రికార్డుల్లో హక్కుల రికార్డును నమోదు చేయడానికి అనుకూలమైన చర్యలు తీసుకోవాలి.

ప్రతి రికార్డు కేవలం క్షేత్ర స్థాయిలో ధృవీకరణతో ఆగిపోకుండా అటవీ మరియు రెవెన్యూ రికార్డులలో నమోదు చేయబడడం చాలా ముఖ్యం. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, వారి హక్కుల రికార్డులలో అటవీహక్కుల నిర్వహణ కోసం ఒక కొత్త కాలమ్‌ను చేర్చింది(రెవెన్యూ చట్టంలో వర్గం (6)).

## 25. RoFR కింద ఇచ్చిన హక్కుల చట్టపరమైన స్థితి ఏమిటి?

RoFR కింద ఇచ్చిన హక్కు చట్టపరమైన హక్కు. హక్కుదారుల పట్టాలపై సంబంధిత అధికారుల సంతకాలు ఉంటాయి. ఇది భార్య-భర్త ఇద్దరి పేర్లతో లేదా ఒక వ్యక్తి మాత్రమే జీవించి ఉంటే, ఆ ఒక్క వ్యక్తి పేరుతో నమోదు చేయబడుతుంది. చట్టం యొక్క సెక్షన్ 4(4) ప్రకారం అట్టి హక్కుని బదిలీ చేయడానికి వీలు లేదు మరియు హక్కుదారుడిని ఆ భూమి/హక్కు నుండి దూరం చేయడానికి వీలు లేదు. కేవలం వారసత్వం ద్వారా ఈ హక్కుని పొందవచ్చు.

## మీకు తెలుసా

1. కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా కూడా మిగతా కుటుంబ సభ్యులు తమ అటవీ హక్కులను కోల్పోరు. కుటుంబం మొత్తం అడవులపై మాత్రమే ఆధారపడి జీవించాల్సిన బలవంతం లేదు.
2. ఆదివాసీలు వారి నివాసాన్ని మార్చినా కూడా అటవీ హక్కులు కోల్పోయే అవకాశం లేదు.
3. వ్యక్తిగత మరియు సాముదాయక అటవీ హక్కుల దావాల కోసం గ్రామసభకు దరఖాస్తు ఇవ్వవచ్చు.
4. కలపేతర అటవీ ఉత్పత్తులను అటవీ ప్రాంతాల నుండి రవాణా చేయడానికి అవసరమైన అనుమతులు గ్రామసభ మాత్రమే ఇవ్వాలి.
5. సాముదాయక అటవీ హక్కులు గ్రామ సభ పేరుతో జారీ చేయబడుతుంది.
6. అటవీ హక్కుల గుర్తింపు పూర్తి అయ్యేవరకు అటవీ భూమిని ఏదైనా ప్రాజెక్ట్ కోసం మళ్ళించకూడదు.
7. హక్కుదారులకు అభ్యంతరం ఉన్నచో, దానిపై తుది నిర్ణయం తీసుకునేంత వరకు అటవీ భూమి నుండి వారిని తొలగించకూడదు.
8. గ్రామసభ కారణాలు తెలియజేయకుండా దావాలను తిరస్కరించకూదు.

DHAATRI

**ధాత్రి ట్రస్ట్**
ప్లాట్ నెం. 10, లోటస్ పాండ్ కాలనీ,
మిలిట్రీ డైరీ ఫార్మ్ రోడ్డు,
తిరుమలగిరి,
సికింద్రాబాద్ - 500015

+91 40 29552404
dhaatri@gmail.com
www.dhaatri.org

CPF

**సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ**
12-13-483/39, ఫస్ట్ ఫ్లోర్,
స్ట్రీట్ నెం. 14, లేన్ 6,
నాగార్జుననగర్ కాలనీ, తార్నాక,
సికింద్రాబాద్ - 500017

+91 40 27154484
info@cpf.in
www.cpf.in

# మన అడవి మన హక్కు

